

నిర్భయమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శుక్రవారం 27-03-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 307 రూ॥ 6.00









# గ్యారెంటీలే అస్త్రాలు..

# పార్టీల గెలుపు ఆశలు!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- అంతటా గ్యారెంటీలే గ్యారంటీలు!?
- తమిళనాడు ప్రజలకు పార్టీల బంపర్ ఆఫర్లు!
- ఒకరిని మించి మరొకరు ప్రకటనలు.
- మూడు ప్రాంతీయ పార్టీలకు పడుతున్న ముచ్చెమటలు?
- లెక్కల మీద లెక్కలు..
- నమ్మకం అపనమ్మకం మధ్య ఉగిస లాటలు!

## విజయ్ ప్రభావం మీదనే రెండు పార్టీలకు భయాలు?

- ఏ పార్టీ ఓట్లు చీల్చుతాడో అని రెండు పార్టీలకు దిగులు.
- ప్రభుత్వ వ్యతిరేక ఓటు పై ఎవరిది పై చేయన్నది అర్థం కావడం లేదు!
- ఎవరి లెక్కలు వారు వేసుకుంటున్నారు!
- సర్వే సంస్థలు చెబుతున్న గందరగోళం మాటలు

**హైదరాబాద్, నేటిధాత్రి:**

ఒకప్పుడు యాత్రలు, పాదయాత్రలు రాజకీయ పార్టీలను అధికారంలోకి తీసుకొస్తాయన్న గ్యారెంటీ కనిపించింది. ఇప్పటికీ దాని ప్రభావం కనిపిస్తోంది. అటు యాత్రలతోపాటు, గ్యారెంటీలు కూడా ఈ మధ్య రాజకీయ పార్టీలకు తోడౌతున్నాయి. గెలుపులో కీలకభూమిక పోషిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్నికలు జరగనున్నాయి. ఆ రాష్ట్రాలలో గ్యారెంటీల గోల మొదలైంది. ముఖ్యంగా తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో ఈ గ్యారెంటీలు ఒక పార్టీలకు ఊపును తెస్తున్నాయని చెప్పడంలో సందేహం లేదు. ప్రస్తుతం తమిళనాడులో అధికారంలో వున్న డిఎంకే కొత్తగా హామీల జోలికి వెళ్లడం లేదు. తమ పాలన చూసి ఓట్లేయమని అడుగుతున్నారు. కాని ఏఐడిఎంకే పార్టీ ఇస్తున్న హామీలు, తమిళ సూపర్ స్టార్ విజయ్ కూడా తన పార్టీ గెలుపుకోసం ఆరుగ్యారెంటీలు ప్రకటించారు. ఈ గ్యారెంటీలన్నీ దాదాపు అందరికీ ఒకే గొడుగులా వున్నాయి. తాజాగా ఏఐడిఎంకే ఇచ్చిన గ్యారెంటీలు కొంత విభిన్నంగా వున్నాయి. నిజానికి గ్యారెంటీలన్నీ ఆచరణ సాధ్యమౌతాయా? అంటే ఎవరూ సరైన సమాదానం చెప్పలేరు. ఎదుకంటే తెలంగాణలో ఆరు గ్యారెంటీలు ఇచ్చారు. అవి ఎంత వరకు అమలుకు నోచుకుంటున్నాయో చూస్తూనే వున్నాం. ఈ గ్యారెంటీలకు భీజం వేసిన కర్నాటకలో కూడా వాటి అమలు అంత ఆశాజనకంగా లేదు. ఈ రెండు రాష్ట్రాలను చూసి గతంలో తెలుగుదేశం కూటమి కూడా ఏపిలో గ్యారెంటీలు ఇచ్చింది. అయితే ఇక్కడ కొన్ని బాగానే అమలు జరుగుతున్నాయి. పొరుగునే వున్న తమిళనాడు కూడ ఆదే బాటలో నడవాలనుకుంటోంది. తాజాగా ఏఐడిఎంకే గ్యారెంటీలు ప్రేజలను ఆకర్షిస్తాయా లేదా అనేది ఎన్నికల ఫలితాలు వస్తే గాని చెప్పలేం. కాకపోతే ఈ గ్యారెంటీలు కొంత జనంలో బాగానే నానుతున్నట్లు తెలుస్తోంది. ప్రతి రేషన్ కార్డు వున్న కుటుంబానికి ఒక ఫ్రిజ్ ఇస్తామని ఏఐడిఎంకే చెబుతోంది. ప్రతి నెల రేషన్ సరుకులతోపాటు కందిపప్పు, వంటనూనె కూడా ఫ్రీగా ఇస్తామంటోంది. ఇక ఇప్పటి వరకు చెన్నైకే పరిమితమైన మహిళలకు ఉచిత ప్రయాణం ఏఐడిఎంకే గెలిస్తే ప్రజలందరికీ తమిళనాడు మొత్తం ఉచిత రవాణ అంటున్నారు. ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.10వేల ఆర్థికసాయం అందిస్తామంటున్నారు. ప్రతి విద్యార్థికి విద్యా రుణాలు అందిస్తాతమంటున్నారు. వృద్దులకు రూ.2వేలు ఫించన్ ఇస్తామంటున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం వంద రోజులుకు బదులు 150 రోజులు ఇస్తామంటున్నారు. ప్రతి వర్కింగ్ మహిళకు 25వేల సబ్సిడీతో స్కూటీ ఇస్తామంటున్నారు. జల్లికట్టు ఎద్దులకు శిక్షణనిచ్చే కుటుంబాలకు ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు, రూ.10లక్షల ఆర్థిక సాయం చేస్తామంటున్నారు. అనేది గ్యారెంటీలు గట్టెక్కిస్తాయా..అధికారం ఇస్తాయా? అనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పుడు కేరళలలోనూ గ్యారెంటీల ప్రచారం జోరుగానే సాగుతోంది. తమిళనాడులో విజయ్ ఆరు గ్యారెంటీలు ఇస్తామంటున్నారు. తెలంగాణ తరహా గ్యారెంటీలు విజయ్ భాగానే ప్రచారం సాగిస్తున్నారు. తమిళనాడు రాజకీయాల్లో ఆసక్తిగానే జనం విజయ్ గ్యారెంటీల వైపు చూస్తున్నారు. విజయ్ ఇస్తున్న హామీలలో డిఎంకే కొన్ని ఇప్పటికే అమలు చేస్తోంది. విజయ్ మాటలు తమిళనాడు ప్రజలు నమ్మొచ్చనే అంటున్నారు. కేరళ ప్రజలు ఎంత వరకు నమ్ముతారనేదానిపై ఆసక్తి నెలకొని వుంది. ఎన్నికల్లో గెలిచేందుకు మాత్రం గ్యారెంటీలు దక్షిణాదిలో పనికొస్తాయని తెలుస్తోంది. ఎన్నికలంటేనే రాజకీయ పార్టీలకు పెద్ద యుద్దం. ఎలాగైనా ఎన్నికల్లో గెలిచేందుకు అనేక హామీలు ఇస్తున్నారు. వాటికి గ్యారెంటీలంటూ పేరు పెడుతున్నారు. త్వరలో జరగనున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో రెండు రాష్ట్రాలలో మాత్రం ఈ గ్యారెంటీల హామీలు బాగానే గుప్పిస్తున్నారు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో ఈ గ్యారెంటీలు పార్టీలను గట్టెక్కిస్తున్నాయని జనం నమ్ముతున్నారు. అయితే గ్యారెంటీలు అనేవి కాంగ్రెస్ పార్టీ పేటేంట్లుగా కూడా జనం చూస్తున్నట్లున్నారు. అందుకే నమ్మే రాష్ట్రాలలో కాంగ్రెస్ విజయం సాదిస్తోంది. నమ్మని రాష్ట్రాలలో కాంగ్రెస్ ఓడిపోతోంది. కాంగ్రెస్ గ్యారెంటీలను ఉత్తరాదిలో కూడా బిజేపి కాపీ కొడుతుంది. కాని వాటికి గ్యారెంటీలు అని పేరు పెట్టడం లేదు. మరో రూపంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా చూపిస్తున్నారు. అందుకే గ్యారెంటీల పర్వం ఎన్నికల సమరంలో ఒక భాగమైపోతుందన్న విషయం స్పష్టంగా తెలుస్తోంది. త్వరలో ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు జరగబోతున్నాయి. అందులో తమిళనాడు, కేరళ కూడా వున్నాయి. కేరళలలో కాంగ్రెస్ కొంచెం బలంగానే వుంది. అక్కడ ఈసారి అదికారంలోకి రావాలన్న కసితోనే పనిచేస్తున్నట్లుంది. కేరళలలో పెద్దగా బిజేపికి స్కోప్ లేదు. కాంగ్రెస్‌కు ఎంతో కొంత స్థానం వుంది. బలమైన పార్టీగా ఇంత కాలం వున్న వామపక్షాలు, ఈసారి కూడా మళ్లీ అదికారం దక్కించుకోవాలన్న తపనతో వున్నాయి. అదే విధంగా కాంగ్రెస్ కూడా ఈసారి కేరళలలో ఎలాగైనా అధికారం దక్కించుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. అందుకు అక్కడ కూడా గ్యారెంటీలను నమ్ముకొని ప్రచారం సాగిస్తోంది. అక్కడ కూడా తెలంగాణలో అమలు జరుగుతున్న ఆరు గ్యారెంటీలపై పెద్దఎత్తున కాంగ్రెస్ ప్రచారం సాగిస్తోంది. అక్కడ ఈ మధ్య అన్ని పత్రికల్లోనూ తెలంగాణలో అమలు జరుగుతున్న ఆరు గ్యారెంటీల ప్రకటనలు ఇచ్చినట్లు సమాచారం. అలా గతంలో ఉత్తరాది రాష్ట్రాలలోనూ ప్రచారం జరిగింది. దీనికి బీజం కర్నాటకలో పడింది. అయితే అక్కడ పాంచ్ పటాకా పేరుతో కాంగ్రెస్ ప్రచారం చేశారు. ఎన్నికల్లో ఘన విజయం సాదించారు. ఆ తర్వాత ఆరు నెలలకు తెలంగాణలో ఎన్నికలు జరిగాయి. తెలంగాణలో ఎన్నికల మ్యానిఫెస్టోలో సుమారు 420 హామీలు ఇచ్చారు. కాని ఆరు గ్యారెంటీల పేరుతో 13 గ్యారెంటీలను ప్రత్యేకంగా ప్రకటించారు. ప్రజలు ఆకర్షించారు. నమ్మించగలిగారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. రేవంత్ సర్కారు ఏర్పడింది. ఇదే కాంగ్రెస్ పార్టీలో అన్ని రాష్ట్రాలకు ఎన్నికల రోల్ మోడల్‌గా పనికొస్తుంది. అయితే దక్షిణాదిలో మరో రాష్ట్రమైన తమిళనాడులో కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో వున్న ఆరు గ్యారెంటీలను సినీ నటుడు విజయ్ తన విటికే పార్టీ ఎన్నికల గ్యారెంటీలను ఇటీవలే ప్రకటించారు. దాదాపు పూర్తిగా తెలంగాణ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పోలి వున్న ఆరు గ్యారెంటీలను విజయ్ ప్రకటించారు. తమిళనాడులో విజయ్ అన్ని రకాల బస్సుల్లో తమిళనాడు మొత్తం ప్రయాణం ఉచితమని చెబుతున్నారు. తమిళనాడులో విజయ్ లక్ష రూపాయలు ప్రస్తావన లేకుండా తులం బంగారం ఇస్తామని చెబుతున్నాడు. పెళ్లికి తులం బంగారం ఇస్తామని అంటున్నారు. దానికి తోడు పిల్లలు పుట్టిన తర్వాత పిల్లలకు 8 గ్రాముల ఉంగరం ఇస్తామని చెబుతున్నారు. తమిళనాడులో విజయ్ మాత్రం ఏడాదికి ఆరు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చెబుతున్నారు. పించన్లు రూ.2500 ఇస్తామని మరో గ్యారెంటీ ఇస్తున్నారు. మహిళలకు కూడా ఇస్తామంటున్నారు. తెలంగాణలో చెప్పినట్లు ఆడపిల్లకు స్కూటీలు ఇస్తామన్నారు. విజయ్ కూడా ఆడపిల్లకు స్కూటీలు ఇస్తామంటున్నారు. ఇలా విజయ్ గ్యారెంటీ వలలు వేస్తున్నారు. ఆయన సభలకు కూడా జనం విరగబడి వస్తున్నారు. విజయ్ సభల్లో ఆ విషయం చెబుతున్నప్పుడు చప్పట్లు, ఈలలు కొడుతున్నారు. తమిళనాడులో కాంగ్రెస్ పార్టీకి పెద్దగా స్కోప్ లేదు. బిజేపికి కూడా పెద్దగా ఆదరణ అంటూ ఏమీ లేదు. కేంద్రంలో అదికారంలో వున్న పార్టీగా తమిళనాడు రాజకీయాలను ఏలాలని చూసినా, ఇప్పట్లో సాద్యమయ్యేలా కనిపించడం లేదు. విజయ్ ఆరు గ్యారెంటీలు అధికార డిఎంకేను ఎంత మేర ఢీకొంటుందన్నది ఎన్నికలు పూర్తియితే గాని తెలియదు. కేరళలలో కాంగ్రెస్ గ్యారెంటీలు ప్రజలు నమ్మే పరిస్దితి కనిపించడం లేదు. ఎందుకంటే కేరళలో వామపక్ష పార్టీలు తెలంగాణ ఆరు గ్యారెంటీల అమలు అబద్దమని ప్రచారం సాగిస్తున్నారు. పైగా అక్కడ సిఎం. పినరన్ విజయ్ కూడా ఖమ్మం వెలుగుమట్ల వివాదాన్ని పెద్దది చేసి ప్రచారం చేస్తున్నారు. ఎల్‌ఈడీ స్క్రీన్లు పెట్టి మరీ చూపిస్తున్నారు. ఉత్తరాదిలో పెద్దగా గ్యారెంటీలు పనిచేయలేదు. మరి తమిళనాడులో విజయ్‌ని నమ్ముతారా? లేక విజయ్ గ్యారెంటీలు నమ్ముతారా? ఏఐడిఎంకే వైపు జనం మొగ్గుతారా? అనేది చూడాలి. గతంలో తమిళనాడులో ఏ పార్టీకైనా ఒక్కసారే ప్రజలు అవకాశమిచ్చేవారు. మొదటిసారి గతంలో జయలలిత పార్టీకి రెండుసార్లు అవకాశం కల్పించారు. ఆ తర్వాత డిఎంకేకు కూడా రెండోసారి ప్రజలు పాలించే అవకాశమిచ్చారు. మరి మూడోసారి కూడా డిఎంకేకే అవకాశమిస్తారా? ప్రత్యామ్నాయ పార్టీలను ఎంచుకుంటారా? డిఎంకే పార్టీకే మరోసారి అదికారం కట్టబెడతారా? అనేది చూడాలి.






నిష్పక్షపాత వార్తల నిలయం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



శుక్రవారం 27-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 307 రూ॥ 6.00


# పీడీఎస్ మంత్రిత్వశాఖను సమర్థవంతంగా నిర్వహిస్తున్న ప్రహ్లాద్ జోషి




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- ఐదుసార్లు వరుసగా ధార్వాడ్ స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నిక
- రెండు సార్లు అత్యధిక మెజారిటీతో అందరి దృష్టిని ఆకర్షించిన నేత
- 1992 –94లో ధార్వాడ్ ఈద్గా మైదానంలో జాతీయ పతాకం ఎగురవేసిన జోషి
- ఎట్టకేలకు ఈ మైదానంపై సుప్రీంకోర్టు అనుకూల తీర్పు
- అప్పగించిన శాఖలు నిబద్ధతతో నిర్వహణ











- 80కోట్ల మంది ప్రజలకు పీడీఎస్ ద్వారా ధాన్యం అందేలా పర్యవేక్షణ
- ఉల్లి ధరల నియంత్రణకు "భారత్ దాల్" పథకం
- కర్ణాటక బీజేపీలో సుస్థిర స్థానం



**హైదరాబాద్, నేటిధాత్రి:**
కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం –ప్రజాపంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి కర్ణాటకకు చెందినవారు. ఆహారం–ప్రజాపంపిణీ శాఖను నిర్వహిస్తున్న 13వ మంత్రిగా, పునరుత్పాదక ఇంధన వనరుల శాకకు పదవ మంత్రిగా కొనసాగుతున్నారు. 2019–24 మధ్యకాలంలో ఆయన పార్లమెంటరీ వ్యవహారాల శాఖను, బగ్గు, మైనింగ్ శాఖలను కూడా నిర్వహించారు. 2004 నుంచి ఆయన పార్లమెంట్ సభ్యుడిగా ధార్వాడ్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2014–16 మధ్యకాలంలో కర్ణాటక రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. 2014–18 మధ్యకాలంలో లోక్‌సభలో ఛైర్‌పర్సన్స్ ప్యానల్‌లో పనిచేశారు. 1962 నవంబర్ 27న మైసూరు రాష్ట్రానికి చెందిన బీజాపూర్‌లో జన్మించారు. తండ్రి పేరు వెంకటేష్ జోషి, తల్లి మాలతీబాయి జోషి. ఈ దంపతులకు ప్రహ్లాద్ జోషి మూడో సంతానం. ఈయన ప్రాథమిక విద్యాభ్యా సం రైల్వే స్కూల్‌లో జరగ్గా, సెకండరీ, హైస్కూల్ విద్యాభ్యాసం హుబ్బళ్లిలోని న్యూ ఇంగ్లీష్ స్కూల్‌లో జరిగింది. హుబ్బళ్లిలోని కడసిద్దేశ్వర్ ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ పూర్తిచేశారు. చిన్నతనం నుంచే ఆయన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పట్ల ఆసక్తి పెంచుకొని అందులో కార్యకర్తగా తన ప్రస్థానాన్ని ప్రారంబించారు. తర్వాతి కాలంలో ఆయన ఆర్‌ఎస్‌ఎస్ శిక్షణా శిబిరాల్లో పాల్గన్నారు.

1992–94 మధ్యకాలంలో హుబ్లీ (కర్ణాటక) ఈద్గా మైదానంలో, రాష్ట్రీయ స్వయం సేవక్ సం ఘ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆర్‌ఎస్‌ఎస్ తరపున ఈ కార్యక్రమంలో పా ల్గనడం ద్వారా ప్రహ్లాద్ జోషి పేరు అందరికీ సుపరిచితులయ్యారు. ఈ ఈద్గామైదానం ఎవరి దనే దానిపై విచారించి ధార్వాడ్ మున్సివల్ కార్పొరేషన్‌కు అప్పగించాలని సుప్రీంకోర్టు తీర్పుచె ప్పింది. ప్రహ్లాద్ జోషి ధార్వాడ్ నియోజకవర్గం నుంచి పార్లమెంట్‌కు 2004, 2009, 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుసగా ప్రాతినిధ్యం వహిస్తు న్నారు. తొలినాళ్లలో పారిశ్రామి కవేత్తగా వున్న ఆయన 1992, 1994 మధ్య కాలంలో హుబ్లీలోని ఈద్గా మైదాన్‌లో జాతీయ పతాకావిష్కరణ కా ర్యక్రమానికి నేతృత్వం వహించడం ద్వారా ఒక్కసారిగా ప్రజల్లో మంచి ప్రాచుర్యం పొందారు.

ఇదే కాలంలో ఆయన "కాశ్మీర్‌ను రక్షించాలి" పేరుతో ఉద్యమాన్ని నడపడం ద్వారా రాష్ట్రవ్యాప్తం గా ప్రజలందరికీ సుపరిచితులయ్యారు. అప్పటినుంచి ఆయన రాష్ట్రంలో ఒక గుర్తింపు పొందిన ప్రముఖ రాజకీయవేత్తగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. తర్వాత ఆయన ధార్వాడ్ జిల్లా కు బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆయన మొట్టమొదటిసారి 2004లో ధార్వాడ్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు పోటీచేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి.ఎస్. పాటిల్‌ను ఓడించారు. ఆ తర్వాత వరుసగా మూడుసార్లు ఇదే పార్లమెంట్ స్థానానికి ఎన్నికవుతూ వచ్చి, ప్ర స్తుతం కూడా ఇదే స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2009లో కర్ణాటకలోని 28 లోక్‌సభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలోనే రెండో అత్యధిక మెజారిటీ సాధించిన నేతగా గుర్తింపు పొందారు. కానీ ఇదే ఎన్నికల్లో కేంద్ర మంత్రులు, ఎంపీలు చాలా మంది ఓటమి పాలవడం గమనార్హం. అంటే రాష్ట్రంలో బీజేపీకి ఎదురుగాలి వీచిన సందర్భంలోనూ ఆయన తన నాయకత్వ పటిమను చూ పారు. మళ్లీ 2019 ఎన్నికల్లో ధార్వాడ్ సీటును లక్షకు పైగా ఓట్ల మెజారిటీతో గెలుచుకొని మరోసారి తన సామర్థ్యాన్ని నిరూపిం చుకున్నారు.

2019 మే నెలలో కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీ కారం చేశారు. తర్వాత ఆయన్ను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ, బగ్గు, మైనింగ్ శాఖల మంత్రిగా ప్రధాని నరేంద్రమోదీ నియమిం చారు. ఆయన 2024 జూన్ వరకు ఈ పదవుల్లో కొనసాగారు. 2024 ఎన్నికల్లో మళ్లీ విజయం సాధించిన తర్వాత ఆయనకు వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజాపంపిణీ మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖలను అప్పగించారు. ప్రస్తుతం ఆయన ఈ శాఖలను నిర్వహిస్తున్నారు. వరుసగా ఒక నియోజకవర్గం నుంచి ఐదుసార్లు ఎన్నికవడం ద్వారా ప్రహ్లాద్ జోషి రికార్డు సృష్టిం చారనే చెప్పాలి. అయితే ఈసారి తన గెలుపు మార్జిన్ తగ్గడం పట్ల కొద్దిగా అసం తృప్తిని వ్యక్తం చేశారు. జోషి దంపతులకు ముగ్గురు కు మార్తెలు. భారతీయ శాస్త్రీయ సంగీతం, క్రికెట్ అంటే ఆయనకు వల్లమాలిన అభిమానం. వినియోగదారుల హక్కులను కాపా డటం, వారిలో తగిన చైతన్యాన్ని నింపడంలో ఆయన ఎంతో చురుగ్గా పనిచేస్తున్నారు. ముఖ్యంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలపై దృష్టి కేంద్రీకరించి, వాటిని అరికట్టేందుకు కృషిచేస్తున్నారు. ప్రజలందరికీ ఆహార భద్రత కల్పించాలన్నదే ఆయన ధ్యే యం. ఆయన తూనికలు, కొలతలు కచ్చితంగా వుండేవిధంగా, వీటికి సంబంధించి ఆధునిక సాంకేతి కతలను ఎప్పటికప్పుడు ప్రవేశపెట్టి అమలు చేయడంలో తగిన శ్రద్ధ చూపుతున్నారు. బ్యూరో ఆఫ్ ఇండి యన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) ద్వారా నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా వుండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆవిధంగా తాను నిర్వహిస్తున్న వినియోగదారుల మంత్రిత్వశాఖ ద్వారా "ఆత్మనిర్భర్ భారత్", "మేకిన్ ఇండియా" కార్యక్రమాలకు మద్దతుగా నిలుస్తున్నారు. అంతేకాదు ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద దేశంలో 80కోట్ల మంది పేదలకు ప్రజాపంపిణీ వ్యవస్థల ద్వారా ఆహార ధాన్యం అందేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. 2024లో మంత్రి గా బాధ్యతలు చేపట్టిన తర్వాత "భారత్ దాల్" స్కీమ్‌ను ప్రారంభించి ఉల్లి వంటి నిత్యావసరాలుతక్కువ ధరలోనే ప్రజలకు అందుబాటులో వుండేలా చర్యలు తీసుకుంటున్నారు.









మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి






# నేటిధాత్రి


నిష్పక్షపాత వార్తల నిజరూపం
21st ANNIVERSARY 2004-2025
తెలుగు వార్త పత్రిక
శుక్రవారం 27-03-2026 పేజీలు : 12
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES
సంపుటి : 21 సంచిక : 307 రూ|| 6.00



# Pralhad joshi: Efficiently Managing The PDS Ministry




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888



## Elected to the loksabha from the dharwad constituency for five conse consecutive terms





- **A leader who garnered widespread attention on two occasions by winning with a massive majority.**
- **Joshi hoisted the national flag at the Dharwad Eidgah Maidan during 1992–94.**
- **The Supreme Court eventually delivered a favorable verdict regarding this ground.**
- **Manages assigned portfolios with unwavering commitment.**
- **Oversees the distribution of food grains to 800 million people through the PDS.**
- **Implemented the “Bharat Dal” scheme to regulate onion prices.**

**HYDERABAD, NETIDHATHRI:**

Pralhad Joshi, the Union Minister for Consumer Affairs, Food, and Public Distribution, hails from Karnataka. He currently serves as the 13th Minister in charge of the Food and Public Distribution portfolio and as the 10th Minister for New and Renewable Energy. Between 2019 and 2024, he also held the portfolios of Parliamentary Affairs, Coal, and Mines. Since 2004, he has represented the Dharwad constituency as a Member of Parliament. He served as the President of the Karnataka State BJP between 2014 and 2016. From 2014 to 2018, he served on the Panel of Chairpersons in the Lok Sabha. He was born on November 27, 1962, in Bijapur, which was then part of Mysore State. His father's name is Venkatesh Joshi, and his mother's name is Malatibai Joshi; Pralhad Joshi is the third child of this couple. He completed his primary education at a Railway School, while his secondary and high school education took place at the New English School in Hubballi. He earned his degree from the Kadisiddheshwar Arts College in Hubballi. From his childhood, he developed a keen interest in the Rashtriya Swayamsevak Sangh (RSS) and began his journey within the organization as a dedicated “Karyakarta” (activist). Subsequently, he actively participated in various RSS training camps.

Between 1992 and 1994, he hoisted the National Flag at the Eidgah Maidan in Hubli (Karnataka) under the aegis of the Rashtriya Swayamsevak Sangh. By participating in this event on behalf of the RSS, Pralhad Joshi became a widely recognized figure. The Supreme Court subsequently delivered a verdict regarding the ownership of this Eidgah Maidan. It gave orders that the property to be handed over to the Dharwad Municipal Corporation.

Pralhad Joshi has consecutively represented the Dharwad parliamentary constituency in the elections held in 2004, 2009, 2014, 2019, and 2024. Although he began his career as an industrialist, he gained immense public prominence overnight by leading the National Flag hoisting ceremony at the Eidgah Maidan in Hubli between 1992 and 1994. During this same period, he became a household name across the entire state by spearheading a movement titled “Save Kashmir.” Since then, he has cemented his position as a prominent and recognized politician within the state. Subsequently, he was elected as the BJP President for the Dharwad district. He contested for the Lok Sabha for the first time in 2004 from the Dharwad constituency. In this election, he defeated the Congress party candidate, B.S. Patil. Following this, he was elected to this same parliamentary seat for three consecutive terms and currently continues to represent this constituency. In the 2009 elections—held for the 28 Lok Sabha seats in Karnataka—he distinguished himself as the leader who secured the second-highest majority in the entire state. Notably, this election witnessed the defeat of many Union Ministers and MPs; thus, he demonstrated his leadership prowess even during a period when the BJP faced political headwinds in the state. Once again, in the 2019 elections, he proved his mettle by winning the Dharwad seat with a majority of over one lakh votes.

In May 2019, he took the oath as a Union Minister. Subsequently, Prime Minister Narendra Modi appointed him as the Minister for Parliamentary Affairs, Coal, and Mines. He continued to hold these portfolios until June 2024. After securing victory once again in the 2024 elections, he was entrusted with the Ministries of Consumer Affairs, Food and Public Distribution, and New and Renewable Energy. He currently oversees these ministries. It can truly be said that Pralhad Joshi has set a record by being elected five consecutive times from the same constituency. However, he expressed slight dissatisfaction regarding the reduced margin of his victory this time around. Mr. and Mrs. Joshi have three daughters. He possesses an immense passion for Indian classical music and cricket.

He works very actively to safeguard consumer rights and to foster appropriate awareness among the public. In particular, he focuses on irregularities within the Public Distribution System and strives to curb them. His primary objective is to ensure food security for all citizens. He pays close attention to ensuring the accuracy of weights and measures, consistently introducing and implementing modern technologies in this regard. Through the Bureau of Indian Standards (BIS), he takes measures to ensure strict adherence to quality standards. In doing so, through the Ministry of Consumer Affairs he currently heads, he lends his support to the “Atmanirbhar Bharat” and “Make in India” initiatives. Furthermore, he constantly monitors the Public Distribution System to ensure that food grains reach 800 million underprivileged people across the country under the Pradhan Mantri Garib Kalyan Yojana. After assuming ministerial responsibilities in 2024, he launched the “Bharat Dal” scheme and has been taking measures to ensure that essential commodities—such as onions—remain available to the public at affordable prices.

**Scan QR to hear and read this news in our Netidhatri**



21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 27-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 307 రూ. 6.00




## నేడు రాష్ట్రాల సీఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

### పశ్చిమాసియా పరిస్థితులపై రాష్ట్రాలకు వివరించే ఛాన్స్

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్‌గా సమావేశం కానున్నారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ అనుసరిస్తున్న విధానాలను వివరించనున్నట్లు సమాచారం. అదేవిధంగా ఆయా రాష్ట్రాల సన్నద్ధత, సహకారంపై చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని-సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం. ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశానికి సిద్ధమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియా యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభంపై కీలక సూచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో చమురు, గ్యాస్‌పై విపరీతంగా వదంతులు వ్యాపిస్తున్నాయి. మధ్యప్రాచ్యం యుద్ధం కొనసాగితే.. ఎదురయ్యే ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలన్న దానిపై మోడీ దిశానిర్దేశర చేయనున్నారు. గత నెల 28 నుంచి పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా లీ ఖమేనీ హతమయ్యాడు. దీంతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. గల్ఫ్ దేశాల్లోని ఇంధన, గ్యాస్ క్షేత్రాలపై క్షిపణులతో విరుచుకుపడింది. అంతేకాకుండా హోర్ముజ్ జలసంధిని కూడా మూసేసింది. దీంతో ప్రపంచ దేశాల్లో చమురు, గ్యాస్ కష్టాలు తీవ్ర స్థాయికి చేరాయి. ఇప్పటికే ఆయా దేశాల్లో అత్యవసర పరిస్థితులు అమలు అవుతున్నాయి. అలాగే భారత్‌లో కూడా కరోనా కాలం నాటి లాక్‌డౌన్ పరిస్థితులు వస్తాయంటూ పుకార్లు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం



- ఆరోగ్యశ్రీ కింద 600 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు
- ఇప్పటివరకు రూ. 2,408 కోట్ల బిల్లులు చెల్లించాం
- విద్య,వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం
- సీఎంఆర్ఎఫ్ నిధులను దుర్వినియోగం చేశారు
- అన్ని బాగోతాలు బయటపెట్టబోతున్నాం
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, నేటిధాత్రి:
గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ. 600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ. 89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రూ. 2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాసు పత్రులకు రూ. 927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ. 1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ. 4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు. పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నారని, దీనిపై విచారణ జరుగుతోందన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ. 2,046 కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయిలను తామే చెల్లిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ. 52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ. 89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి చెప్పారు. కోతలు పెట్టాల్సి వస్తే వేరే కోతలు పెడతామని అన్నారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకు వస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో రూ. 2,046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. గతంలో ఈ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందన్నారు. 27 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల వైద్యం కోసం రూ. 4,500 కోట్లు చెల్లించామన్నారు. టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లడం లేదని సీఎం అన్నారు. ఈ కాలేజీల నిర్వహణను గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చామని వివరించారు. విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ. 3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఆ పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు.

## నిలకడగా సోనియా ఆరోగ్యం

### గంగారాం ఆస్పత్రి వైద్యుల వెల్లడి

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. మార్చి 24వ తేదీ రాత్రి జ్వరం కారణంగా ఆమె న్యూఢిల్లీలోని సర్ గంగారాం ఆస్పత్రిలో చేరారు. ప్రత్యేక వైద్యుల బృందం పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలోనే సోనియా ఆరోగ్యానికి సంబంధించి గంగారాం ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ విజయ్ స్వరూప్ గురువారం హెల్త్ బులిటిన్ విడుదల చేశారు. సోనియా ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని తెలిపారు. చికిత్సకు సోనియా ఆరోగ్యం సహకరిస్తోందని వెల్లడించారు. ఆమెకు సీనియర్ డాక్టర్ల బృందం చికిత్స అందిస్తోందని, ఇంకా పర్యవేక్షణ అవసరం ఉందని తెలిపారు. కాగా, డాక్టర్లు సిస్టమేటిక్ ఇన్‌ఫెక్షన్‌ను నయం చేయడానికి సోనియాకు యాంటీ బయాటిక్స్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మరికొన్ని రోజులు ఆమెను ఆస్పత్రిలోనే ఉంచి చికిత్స అందించే అవకాశం ఉంది.



## ఏపీ కేబినేట్ కీలక నిర్ణయాలు

- రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ తీర్మానం
- కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని నిర్ణయం
- 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటు
- వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజులు
- ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ

అమరావతి, నేటిధాత్రి:
రాజధాని అమరావతి అంశంపై ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ, దానికి పూర్తిస్థాయిలో చట్టబద్ధత కల్పించేలా మంత్రివర్గం కీలక తీర్మానం చేసింది. గత కొంతకాలంగా సాగుతున్న న్యాయ, పరిపాలన పరమైన చిక్కులను తొలగించి, అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, పాలనపరమైన అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్-5ను సవరించాల్సిందిగా మంత్రివర్గం తీర్మానం చేసింది. కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా నీరుకొండలో ఎస్ఆర్ఎం వర్సిటీ, 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. అలాగే రాష్ట్రంలో 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజుల కేటాయింపులపై చర్చించారు. ఖనిజ లీజుల కేటాయింపులో ప్రీమియం, సీనరేజ్ ఫీజుల్లో 50శాతం రాయితీ ఇవ్వనున్నారు. కుప్పం బాలికల పాఠశాలలో పీఈటీ, నర్సు, రికార్డు అసిస్టెంట్ పోస్టుల మంజూరుకు ఆమోదం ఇచ్చింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ చేసింది. జలవనరుల శాఖలో వివిధ ప్రాజెక్టుల ఆధునికీకరణ, మరమ్మతులకు పరిపాలన అనుమతులు ఇచ్చారు. వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నది. ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు చేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది. కొత్త రాజధానిగా సీఆర్డీఏ చట్టం పరిధిలోని అమరావతి పేరు చేర్చాలని క్యాబినెట్ తీర్మానించింది. 28న అసెంబ్లీలో 4 గంటలపాటు చర్చించి తీర్మానించాలని నిర్ణయించింది. రాజధాని చరిత్రను ప్రజలకు తెలియ జేయాలని సీఎం చంద్రబాబు క్యాబినెట్‌కు సూచించారు. క్యాబినెట్ సమావేశంలో భాగంగా విద్యుత్ వ్యవస్థపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏప్రిల్ 5 నుంచి 14 లోపు ప్రతి నియోజకవర్గంలో 2 వేల చొప్పున సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించారు. పీఎం కుసుమ్ ద్వారా పవర్ లాస్‌లు తగ్గించేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థల్ని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ల వద్ద ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సాంకేతికత అందిపుచ్చుకుంటూ సంస్కరణలు తీసుకొనస్తూ విద్యుత్‌శాఖ ముందుకెళ్లాలని సూచించారు. ఆదాయంలో 99శాతం జీతాలకే సరిపోతోంది. కేంద్ర సాయం అప్పులు, వడ్డీలు కట్టేందుకే సరిపోతోంది. క్లిష్టపరిస్థితు ల్లోనూ సంక్షేమం అందిస్తూ అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం. కేంద్ర పథకాలను ఎక్కువగా మనం ఉపయోగించుకుంటున్నాం. ఈ పార్లమెంట్ భేటీలోనే రాజధానిగా అమరావతి చట్టబద్ధత సవరణ బిల్లు పెడతారు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఆరోగ్యశ్రీపై అబద్ధాలు చెప్పే ప్రయత్నం

- మైక్ కట్ చేయడం ద్వారా నిజాలు దాచారు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సంబంధించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై ఎమ్మెల్యే హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. అసెంబ్లీ వేదికగా తమ గళాన్ని వినిపించేందుకు ప్రయత్నించినప్పటికీ, మైక్ ఇవ్వకపోవడంపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైకులు కట్‌చేసి తాము చెప్పాలనుకున్న వాస్తవాలను సభ దృష్టికి తీసుకురాకుండా ప్రభుత్వం అడ్డుపడుతోందన్నారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. 'ఆరోగ్యశ్రీ ఖర్చుల పెంపుపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. 2014 జూన్ 2 నాటికి ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ. 32 కోట్లు ఖర్చయ్యేవి. 2023 నాటికి ఇది రూ. 68 కోట్లకు చేరుకుంది. కానీ.. ప్రభుత్వం రూ. 89 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెబుతోంది. జనాభా పెరుగుదల, వైద్య ఖర్చుల పెరుగుదల దృష్ట్యా ఈ పెంపు సహజం, ఇందులో కాంగ్రెస్ కొత్తగా సాధించిన ఘనతేమీ లేదు. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే ఆరోగ్యశ్రీ ఖర్చులు బాగా పెరిగిపోయాయి. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, పనులు చేపట్టిన ఆసుపత్రుల నిర్మాణానికి ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఆ ఆస్పత్రులన్నీ పూర్తై ప్రజలకు మెరుగైన సేవలు అందేవి. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు మరింత అండగా నిలవాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్సైజ్ అదాయంలో వాటాను పెంచి నిధులను సమకూర్చింది' అని అన్నారు.



## మధ్యాహ్న భోజనంలో చేపలు: మంత్రి

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో చేపలు అందించనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. రాష్ట్రంలో బలమైన పశుసంపద ఉందని, గుడ్ల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్నామని ఆయన తెలిపారు. మైనార్టీల విద్యకు భారీగా నిధులు వెచ్చిస్తున్నట్లు మంత్రి అజారుద్దీన్ తెలిపారు. పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు, మైనార్టీ, సంక్షేమ శాఖల పద్దులను శాసనసభ ఆమోదించింది.

## దావోస్ పర్యటనలో రూ. 2.19 లక్షల కోట్లు పెట్టుబడులు

### విపక్షాల విమర్శలను తిప్పికొట్టిన శ్రీధర్ బాబు



హైదరాబాద్, నేటిధాత్రి:
దావోస్ పెట్టుబడులు, ఎంవోయూలపై శాసనసభలో విపక్ష సభ్యులు చేసిన విమర్శలను మంత్రి శ్రీధర్‌బాబు తిప్పికొట్టారు. దావోస్ పర్యటనల్లో తెలంగాణకు రూ. 2.19 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. పెట్టుబడిదారులతో ప్రభుత్వం 44 ఎంవోయూలు కుదుర్చుకుందని వెల్లడించారు. ఈ ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. దావోస్ పర్యటనల్లో 44 ఎంవోయూలు ప్రభుత్వం కుదుర్చుకుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రానికి రూ. 2.19 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని అన్నారు. అసెంబ్లీలో దావోస్ పెట్టుబడులపై శ్రీధర్ బాబు మాట్లాడారు. పెట్టుబడులతో 68,150 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు వస్తాయని, 2024 దావోస్ లో 18 ఎంవొయూలు.. రూ. 40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలియజేశారు. రూ. 81,800 కోట్ల పెట్టుబడులతో 6 కంపెనీలకు భూముల కేటాయింపు జరిగిందని, భూముల కేటాయింపుతో ప్రభుత్వానికి రూ. 1,540 కోట్ల ఆదాయం కేటాయించామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మరో 3 కంపెనీలకు రూ. 30 వేల కోట్ల పెట్టుబడుల కోసం భూముల గుర్తింపు చర్యలు చేశామని, నిజామాబాద్ ఐటీ టవర్ లో 11 కంపెనీలు కార్యకలాపాలు జరిగాయని అన్నారు. నిజామాబాద్ లో 681 సీట్ల సామర్థ్యంతో ఐటి టవర్ నిర్మించామని, నిజామాబాద్ ఐటీ టవర్ లో ప్రస్తుతం 276 మంది ఉద్యోగాలు పనిచేస్తున్నారని అన్నారు. పెట్టుబడుల ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేస్తామని, పరిశ్రమల ఏర్పాటు వల్ల రాష్ట్రానికి బహుళ ప్రయోజనాలు, ఉపాధి లభిస్తుందని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## బాలకృష్ణకు అరుదైన గౌరవం

### జీవిత సాఫల్య పురస్కారం అందచేత



న్యూఢిల్లీ,నేటిధాత్రి:
నందమూరి బాలకృష్ణ కెరీర్‌లో ఆయనకు మరో అరుదైన గౌరవం వచ్చి చేరింది. న్యూఢిల్లీలోని భరత్ మండపంలో అట్టహాసంగా జరిగిన అంతర్జాతీయ ఢిల్లీ చలనచిత్రోత్సవం 2026 వేడుకల్లో బాలకృష్ణను 'భైరవ-రుద్ర' జీవిత సాఫల్య పురస్కారం'తో ఘనంగా సత్కరించారు. సినిమా రంగంలో యాభై ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న బాలకృష్ణ పౌరాణిక పాత్రల్లో తండ్రికి తగ్గ తనయుడిగా మెప్పించడమే కాకుండా, మాస్ ఎంటర్‌టైనర్లతో బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించడం ఆయనకే చెల్లింది. మార్చి 25న జరిగిన ఈ వేడుకలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా చేతుల మీదుగా బాలయ్య ఈ అవార్డును అందుకున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'భగవంత్ కేసరి' 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాలలో 'ఉత్తమ తెలుగు చిత్రం'గా నిలిచి సంచలనం సృష్టించింది. కళారంగానికి బాలకృష్ణ చేసిన విశేష కృషిని గుర్తిస్తూ 2025లో భారత ప్రభుత్వం దేశ మూడవ అత్యున్నత పౌర పురస్కారం 'పద్మభూషణ్'తో గౌరవించింది. నటుడిగానే కాకుండా సేవా కార్యక్రమాలతో (బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి), రాజకీయ నాయకుడిగా కూడా బాలకృష్ణ తనదైన ముద్ర వేశారు.

## రాష్ట్రంలో ఇంధన కొరత లేదు



- ప్రజలు ఆందోళనకు గురి కావద్దు
- పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో ఇంధన నిల్వలు ఉన్నాయని.. దీనిపై ఆందోళన అవసరం లేదని ప్రజలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. బుధవారం 2,123 ట్యాంకర్స్ పెట్రోల్ సరఫరా చేశామన్నారు. అలాగే 10,799 లీటర్లు సరఫరా చేశారని వివరించారు. యావరేజ్‌గా 5,883 లీటర్ల పెట్రోల్ వినియోగం ఉంటే.. బుధవారం ఒక్క రోజే 84 శాతం అధికంగా పెట్రోల్ సరఫరా చేశారని చెప్పారు. 22,127 కిలో లీటర్ల డీజిల్ ఆయిల్ కంపెనీలు సరఫరా చేశాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ 596 అవుట్ లెట్స్ ఉన్నాయని అన్నారు. ప్రతీ బంక్‌లో పౌరసరఫర, సివిల్ సప్లై, రెవెన్యూ, పోలీస్, లీగల్ మెట్రాలజీ అధికారుల బృందం పరిశీలన చేస్తుందని తెలిపారు. బుధవారం కంటే.. గురువారం పెట్రోల్ బంకుల వద్ద రద్దీ తగ్గిందన్నారు. రాష్ట్రంలో గృహ వినియోగంలో 1,28,24,087 ఎల్పీజీ కనెక్షన్లు ఉన్నాయని.. ప్రతీ రోజు 2,20,000 గ్యాస్ బుకింగ్స్ జరుగుతున్నాయని పేర్కొన్నారు. బుధవారం ఒక్క రోజే 2,19,980 సిలిండర్లు సరఫరా చేశామన్నారు. వినియోగదారులు అధికంగా బుకింగ్స్ చేయడం వల్ల కొంత ఇబ్బంది ఏర్పడుతుందని స్టీఫెన్ రవీంద్ర వివరించారు. అలాగే 1,03,275 పైప్ న్యాచురల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్లు ఉన్నాయని చెప్పారు. 2,78,418 క్యూబిక్ మీటర్లు సరఫరా చేస్తున్నారని తెలిపారు. కేంద్రం ఆదేశాల మేరకు పీఎన్జీ, సీఎన్జీని విస్తరించాల్సి ఉందని చెప్పారు. 24 గంటల్లో ప్లాంట్లకు అనుమతి ఇవ్వడంతో పాటు పలు రాయితీలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందని స్టీఫెన్ రవీంద్ర వివరించారు.

## నేడు శ్రీరామనవమి వేడుక

- నగరంలో శోభాయత్రకు భారీగా ఏర్పాట్లు
- యాత్ర మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు



హైదరాబాద్, నేటిధాత్రి:
శ్రీరామనవమి శోభాయాత్ర సందర్భంగా హైదరాబాద్ నగరంలో శుక్రవారం ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. సీతారాంబాగ్ దేవాలయం నుంచి కోఠిలోని హనుమాన్ వ్యాయామశాల వరకు శోభాయాత్ర జరగనుంది. ఈ మార్గంలో వాహనాలకు అనుమతి ఉండదు. శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్‌ను ఇతర మార్గాల్లోకి మళ్లించనున్నారు. సీతారాంబాగ్, బోయిగూడ కమాన్ నుంచి మల్లేపల్లి ఎక్స్ రోడ్స్ వైపు ట్రాఫిక్ మళ్లించనున్నారు. మంగళ్‌హాట్, గాంధీ విగ్రహం, పురానాపూల్, జుమేరాత్ బజార్ నుంచి వచ్చే వాహనాలను టక్కర్‌వాడీ జంక్షన్ వైపు డైవర్ట్ చేయనున్నారు. ఎంజే బ్రిడ్జ్, బేగంబజార్, అఫ్జల్‌గంజ్, సిటీ కాలేజీ వైపు వెళ్లే వాహనాలను జుమేరాత్ బజార్ మీదుగా మళ్లించనున్నారు. అబిడ్స్ జీపీఓ, సుల్తాన్ బజార్, కోఠి, అబిడ్స్ ప్రధాన రోడ్ల వద్ద ట్రాఫిక్‌ను నిలిపివేయనున్నారు. బేగంబజార్, అఫ్జల్‌గంజ్, ఎంజే మార్కెట్, కోఠి, కాచిగూడ ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ రద్దీగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా చర్యలు తీసుకునేందుకు హైదరాబాద్ పోలీసులు సిద్ధమవుతున్నారు. సీతారాంబాగ్ టెంపుల్ నుంచి సుల్తాన్‌బజార్ వరకు జరిగే ఈ శోభాయాత్ర మార్గంలో వాహనాలకు మళ్లింపులు అమలు చేస్తారు. ప్రత్యేకంగా బేగంబజార్, అఫ్జల్‌గంజ్, ఎంజే మార్కెట్, కోఠి, కాచిగూడ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఉండే అవకాశం ఉంది. ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. శ్రీరామనవమి శోభాయాత్రను అత్యంత వైభవంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సర్వం సిద్ధమయ్యారు. 2010లో ప్రారంభమైన ఈ యాత్ర అతి తక్కువ కాలంలోనే దేశవ్యాప్త గుర్తింపు పొందిందని, సీతారాం బాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే ఈ వేడుకను భక్తులు క్రమశిక్షణతో జరుపుకోవాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కోరారు.

# రాజకీయ శిఖరం.. పాలనా సౌధం!

•దేశమంతా నలుదిశలా మారు మరోగుతున్న నమో మంత్రం.

•12 ఏళ్లుగా దేశమంతా వెలుగుతున్న ప్రజా కిరణం.

•25 సంవత్సరాలుగా పాలనాపెద్దగా సుదీర్ఘ ప్రయాణం.

•మోడీ రికార్డును బ్రేక్ చేయడం భవిష్యత్తుభారతం లో ఎవరికీ సాధ్యం కాదు.

•భారతావని ఉన్నంత వరకు ఈ రికార్డ్ పదిలం.

•అది ఒక్క నరేంద్రదామోదర్ దాస్ మోడీ కే సొంతం.

•మోడీ అనే పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచే సంతకం.

•13 ఏళ్లపాటు గుజరాత్ ముఖ్యమంత్రిగా సేవలు!

•ఓటమి ఎరగని నాయకుడుగా రికార్డులు.




•మూడు సార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా గెలుపు.

•ఆ వెంటనే ప్రధానిగా మూడు సార్లు వరుస గెలుపులు.

•ఏడు సార్లు వరుసగా గుజరాత్ లో బీజేపీ గెలుపులు.

•దేశమంతా గుజరాత్ మోడల్ తో అభివృద్ధి పునాదులు.

•ప్రధానిగా దేశమంతా కాషాయ జెండా ఎగురవేసిన ఏకైక నాయకుడు.

•"మోడీ,అమిత్ షా" ద్వయం అంటేనే అదో రాజకీయ వ్యూహం.

•ఆ ద్వయాన్ని ఎదుర్కొలేక గిలగిల లాడుతున్న కాంగ్రెస్.

•ఇంకా 25 ఏళ్ళు వుంది.. మరింత ముందుంది అని చెప్పిన ఏకైక నాయకుడు.

•ఇంకా రెండు సార్లు ప్రధానిగా పని చేయగల ఆరోగ్యం మోడీ సొంతం.

•దేశ ప్రజల ఆశీర్వాదమే మోడీ బలం.

•ఇప్పటికే విశ్వ గురువుగా ప్రపంచమే కొనియాడుతున్న నాయకత్వం.

## ఆకాశమంత వ్యక్తిత్వం..ఎవరికీ అంతు చిక్కని చాణక్యం!



**చీఫ్ ఎడిటర్**
**కట్టా రాఘవేందర్ రావ్**
**9063524136 , 9908658888**

**హైదరాబాద్, నేటిధాత్రి:**

జనం నమ్మకాన్ని నిలబెట్టే వారే నాయకుడు. జనం ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించేవారే పాలకులు. అలా జనం గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకొని 25 సంవత్సరాలుగా పాలకుడుగా కొనసాగుతున్న ఏకైక నాయకుడు, పాలకుడు ప్రదానమంత్రి నరేంద్ర మోడీ. దేశ ప్రజలంగా విశ్వగురువుగా కీర్తించుకుంటున్న ఏకైక నాయకుడు కూడ ప్రధాని నరేంద్ర మోడీ. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన నాయకులలో ఏ ఒక్కరినీ ప్రజలు అంత గొప్పగా పిలుచుకోవడం లేదు. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్ల తర్వాత దేశం ప్రపంచ దేశాలకు దిక్సూచీగా మార్చిన నాయకుడిగా లోకమే గర్వపడుతున్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ. మన దేశంలోనే ఎవరెస్టు శిఖరమంత ఎత్తు ఎదిగిన ఒకే ఒక్కడు ప్రదాని నరేంద్ర మోడీ. తరతరాలకు ఆదర్శంగా నిలిచేలా తన పాలనా విధానాన్ని ఒక సౌధంలా నిర్మించి నాయకుడు కూడా మోడీయే కావడం విశేషం. ఇన్ని సుగుణాలు కలిగిన నాయకుడిగా దేశమంతా చూస్తున్న ఒకే ఒక్క



నాయకుడు నరేంద్ర మోడీ. అందుకే గత ఇరవై ఐదు సంవత్సరాలుగా నిర్విరామంగా, నిరంతరంగా అటు నాయకుడుగా, ఇటు పాలకుడిగా తన కర్తవ్యం నిర్వహిస్తున్న ఏకైక ప్రజాపెన్నిది నరేంద్ర మోడీ. ఆయనది ఆకాశమంత వ్యక్తిత్వం. అందుకే దేశ ప్రజలకు నరేంద్ర మోడీ నాయకత్వం అంత ఆరాధనత్వం. సహజంగా నాయకులకు జేజేలు కొట్టడం వేరు. కాని జనం ఆదార్యడిగా కొలుస్తున్న నాయకుడు నరేంద్ర మోడీ. ఇక రాజకీయంగా ఆయన వేసే అడుగులు ఎవరికీ అంతు పట్టవు. ఆయన వ్యూహాలు చేధించే నాయకుడు దేశంలోనే లేరు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఆయన 13 సంవత్సరాల పాటు పాలించారు. అక్కడి నుంచి నేరుగా దేశ ప్రదానిగా పాలకుడిగా మారారు. విశ్వ విజేతను విశ్వ గురువుగా కొనియాడబడుతున్నారు. అది కేవలం బిజేపి పార్టీ నాయకులే కాదు, అన్ని వర్గాల ప్రజలు ఆయను విశ్వగురువుగా గుర్తిస్తున్నారు. కీర్తిస్తున్నారు. మోడీ తప్ప దేశాన్ని కాపాడే నాయకత్వం మరొక పార్టీకి గాని, నాయకుడికి గాని లేదని ప్రజలు పన్నెండేళ్ల క్రితం తీర్మానించుకున్నారు. నాటి నుంచి నరేంద్ర మోడీ మాత్రమ కావాలని ఎన్నుకుంటున్నారు. పాలకుడిగా చూసుకుంటున్నారు. ఆ పాలకుడే మన ప్రాణాలకు రక్ష అనుకుంటున్నారు. అందుకే గుజరాత్‌కే పరిమితమైన బిజేపిని దేశ మంతా విస్తరింపజేసిన ఏకైక నాయకుడు నరేంద్రమోడీ. ఒకప్పుడు కొన్ని రాష్ట్రాలకే పరిమితమైన బిజేపి ఇప్పుడు దేశమంతా కాషాయ మయం చేసిన నాయకుడు నరేంద్ర మోడీ. ఎవరూ ఊహించనంత ఎత్తులో బిజేపిని నిలబెట్టారు. భవిష్యత్తు తర తరాలకు చెక్కు చెదరని పునాదులు బిజేపికి వేస్తున్నారు. దేశమంతా వినిపించే ఏకైక నామం నరేంద్ర మోడీ. దేశమంతా కొలిచే ఏకైక నాయకుడు నరేంద్ర మోడీ. ఏ రాష్ట్రంలోనా సరే బిజేపి గెలవాలంటే, గెలిచినా బిజేపి పాలించాలంటే ప్రజలు చూసి ఎన్నుకునేందుకు చూసే ఏకైక దారి నరేంద్ర మోడీ. అందుకే గుజరాత్ నుంచి ఆయన నేరుగా దేశ నాయకుడిగా ఎదిగారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా వున్న సమయంలో ఆయన రాష్ట్ర అభివృద్ధికి వేసిన దారులు దేశమంతా చూసింది. గుజరాత్ మోడల్ అన్ని రాష్ట్రాలు కావాలని కోరుకున్నాయి. చివరికి దేశానికే నరేంద్ర మోడీ నాయకత్వం కావాలిన కోరుకున్నారు. అందుకే 2014 ఎన్నికల్లో మొదటిసారి బిజేపి సంపూర్ణ మెజార్టీతో విజయదుందుబి మోగించింది. అక్కడ మొదలైన విజయయాత్రలు ఇక పెరుగుతూనే వున్నాయి. 2019 ఎన్నికల్లో తిరుగులేని శక్తిగా బిజేపి మారింది. ఎదరులేని నాయకుడిగా మోడీ ఎదిగారు. మోడీకి ఎదరు నిలబడి రాజకీయాలు చేసేవారు కరువయ్యారు. ఎవరెన్ని ప్రచారాలు చేసినా, ఎన్ని రకాలుగా ప్రజల ఆలోచనల్లో మార్పులు తీసుకురావాలని చూసినా కుదలేదు. దేశ ప్రజల గుండెల్లో వున్న ఏకైక నాయకుడుగా కొలువబడుతున్న నాయకుడు ప్రధాని మోడీ. దాంతో ఏ పార్టీ ఆయనను కదలించలేపోతున్నాయి. గత ఎన్నికల ముందు ప్రతిపక్షాలు చేసిన కొంత అరాజకీయం వల్ల బిజేపికి కొంత మెజార్టీ తగ్గింది. కాని మోడీ చరిష్మా ఏ మాత్రం తగ్గలేదు. పైగా మోడీలో మరింత కసి పెంచింది. అందుకే ఆ తర్వాత జరిగిన రాష్ట్రాల ఎన్నికల్లో బిజేపి అనూహ్య విజయాలే కాదు, అపూర్వ విజయాలు అందుకుంటూ వచ్చింది. మూడు రాష్ట్రాలలో హాట్రిక్ విజయాలను సొంతం చేసుకున్నది. డిల్లీ రాష్ట్రాన్ని కూడా బిజేపి వశం చేసుకున్నది. ఇలా అప్రతిహాత విజయాలు చూసిన నాయకుడు దేశంలోనే ఎవరూ లేరు. పాలకుడిగా ఏకంగా 8వేల, 9వందల, 37 రోజులు పూర్తి చేసుకున్న నాయకుడిగా నరేంద్ర మోడీ రికార్డులకెక్కారు. అయితే ముఖ్యమంత్రిగా సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ 24 సంవత్సరాలకు పైగా పూర్తి చేసుకున్నారు. తర్వాత రికార్డు పశ్చిమబెంగాల్ సిఎంగా పనిచేసిన మాజీ దివంగత ముఖ్యమంత్రి జ్యోతిబసు సుమారు 24 సంవత్సరాలు పనిచేశారు. ప్రధానిగా నరేంద్ర మోడీ సరికొత్త రికార్డు సృష్టించేదుకు రాజకీయ పాలనా ప్రయాణం సాగిస్తున్నారు. దేశానికి తొలి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ సుమారు 17 సంవత్సరాల పాటు పనిచేశారు. తర్వాత 15 సంవత్సరాలకు పైగా ఇందిరాగాంధీ ప్రదానిగా పనిచేశారు. మూడోసారి ప్రధాని అయిన మోడీ ఈ సారి పాలనా సమయం పూర్తయ్యే సరికి ఇందిరాగాందీ రికార్డును సమం చేస్తారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిస్తే నెహ్రూ రికార్డును కూడా దాటేస్తారు. అందుకే ఈ మధ్య ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు బాగా వైరల్ అయ్యాయి. తనుకు ఇప్పుడు 75 సంవత్సరాలు. ఇంకా 25 సంవత్సరాలు ముందున్నాయి అన్నారు. అంటే ఇంకా కనీసం ఆయన రెండు సార్లు ప్రధానిగా పనిచేసేందుకు కూడా సిద్దంగా వున్నట్లు చెప్పకనే చెప్పారు. మరో రెండు సార్లు మోడీ ప్రధాని అయితే ఆయన రికార్డు కొన్ని వేల సంవత్సరాల వరకు కూడా పదిలంగానే వుంటుందని అనుకోవాలి. ఆ తర్వాత కూడా మోడీ రికార్డును తిరగరాసే నాయకుడు వస్తాడన్న నమ్మకం లేదు. ఇంత సుధీర్ఘ కాలం పాటు పాలకుడిగా అవకాశం రావడం అనేది సామాన్యమైన విషయం కాదు. దేవుడు తనని ఏదో ఒక కార్యం మీద పంపించాడని మోడీ చెప్పినట్లే నిజం కూడా కావొచ్చు. లేకుంటే ఒక నాయకుడికి ఇంత ఛరిష్మా ఏమిటి? ఆయన అంటే దేశ ప్రజలు ఇంతగా ఆదరించడమేమిటి? రికార్డులన్నీ ఆయనే తిరగ రాయడమేమిటి? ఇంత వయసులో కూడా నవయువకుడిగా వుండడం ఏమటీ? ఏదో ఒక తెలియని శక్తి ఆయనను నడిపిస్తుందని చెప్పడంలో సందేహం లేదు. అది సామాన్యులకు సాధ్యమయ్యేది కాదు. ప్రధాని మోడీకి సన్నిహితుడు, స్నేహితుడిగా వున్న అమిత్‌షాతో కలిసి వేసే రాజకీయ పాచికలకు ఎదురుండదు. తిరుగుండదు. దేశ ప్రజల ఆశీర్వాదమే మోడీ బలం. మోడీ నాయకత్వమే దేశానికి ధైర్యం.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి





"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం
చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను వింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ....
21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం
మీ కట్టా శివ సుబ్రహ్మణ్యం సీఈఓ, నేటిధాత్రి డిజిటల్ మీడియా 8520007444
మీ కట్టా రాఘవేందర్ రావ్ సీఈఓ, నేటిధాత్రి దినపత్రిక 9908658888, 8297779999

# అసెంబ్లీ ముట్టడికి ఉద్యమకారులంతా సిద్ధామవ్వాలి

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పరకాల నియోజకవర్గ అధ్యక్షులు రావుల రంజిత్**



**పరకాల, నేటిధాత్రి:** 30న తెలంగాణ అసెంబ్లీని ముట్టడిస్తామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పరకాల నియోజకవర్గ అధ్యక్షులు రావుల రంజిత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. గత8సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల హక్కులపై పోరాటం చేస్తున్నామని,కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టినటువంటి హామీలు తెలంగాణ ఉద్యమకారులకు ఇప్పటివరకు అమలు చేయడం లేదన్నారు,కమిటీ వేస్తానని చెప్పి సంవత్సరాలు కావస్తున్న కూడా కమిటీ వేయడం లేదని తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఉద్యమకారులు స్వచ్ఛందంగా అసెంబ్లీని ముట్టడికి సిద్ధమాయ్యమన్నారు. తెలంగాణలోని ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా కచ్చితంగా సంఘాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయలని పిలుపునిచ్చారు.

# ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ సవరణ బిల్లు భారత్ను అగ్రగామిగా నిలబెడుతుంది..

**మునుపటి వ్యవస్థలోని ప్రధాన లోపాలను పరిష్కరిస్తుంది.. భారతీయ, విదేశీ కోర్టుల మధ్య సమన్వయాన్ని, విదేశీ చర్యల గుర్తింపును అనుమతిస్తుంది.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కోడ్ ఆలస్యాన్ని తగ్గిస్తుంది.. సంస్థాగత సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుంది.. భారత ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశ పెట్టిన ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ సవరణ బిల్లు.. స్వాగతించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.. సంస్కరణలకు మారు పేరు ఎన్ డి ఏ సర్కార్ అంటూ కొనియాడిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు...**



**చిత్తూరు, నేటిధాత్రి:** భారత ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశ పెట్టిన "ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ సవరణ బిల్లు" భారత దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలబెడుతుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. మునుపటి వ్యవస్థలోని ప్రధాన లోపాలను పరిష్కరిస్తుందన్నారు. భారతీయ, విదేశీ కోర్టుల మధ్య సమన్వయాన్ని, విదేశీ చర్యల గుర్తింపును అనుమతిస్తుందనీ తెలిపారాయన. అంతేకాకుండా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కోడ్ ఆలస్యాన్ని తగ్గిస్తుందనీ. సంస్థాగత సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుందనీ చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ వివరించారు. భారత ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశ పెట్టిన ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ సవరణ 2025 బిల్లును స్వాగతించించడంతో పాటు మద్దతు తెలిపారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. సంస్కరణలకు మారు పేరు ఎన్ డి ఏ సర్కార్ అంటూ కొనియాడారు. ఈ బిల్లు ప్రధాని నరేంద్ర మోదీ , ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నాయకత్వంలో భవిష్యత్తు–ఆలోచన చేసే ప్రభుత్వానికి ప్రతిబింబమన్నారు. ప్రభుత్వం ఇన్సాల్వెన్సీ కోడ్‌లోని లోపాలను గుర్తించి, వాటిని సరిదిద్దేందుకు నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తుందన్నారుఇన్సాల్వెన్సీ కోడ్ సమయబద్ధమైన పరిష్కారం, విలువ పెంపుదల చేయడమే లక్ష్యంగా పెట్టుకుందనీ.., అయినప్పటికీ, దీని అమలులో లోపాలు, 330 రోజుల పరిమితి కంటే ఎక్కువగా ఉన్న వివాదాల పరిష్కారానికి పట్టే సమయం, సగటున 688 రోజులకు చేరుకోవడం వంటి లోపాలు బయటపడ్డాయనీ చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., అదనంగా 71% కేసులు నిర్దేశించిన పరిమితులను ఉల్లంఘించడం, అధిక లిక్విడేషన్‌కు, విలువ కోరుకుపోవడానికి దారితీస్తున్నాయన్నారు. ఈ సమస్యలను గుర్తించిన కూటమి ప్రభుత్వం, ఇప్పటికే ఉన్న ఫ్రేమ్‌వర్క్‌ను బలోపేతం చేయడమే కాకుండా, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కొత్త విధానాలను ప్రవేశపెట్టిందని తెలియజేశారు. ఇన్సాల్వెన్సీ చర్యలు ఎక్కువగా ట్రిబ్యునల్‌ల ద్వారా అధికారిక ప్రవేశం పై ఆధారపడి ఉండేవనీ ఇది తరచుగా ఆలస్యానికి దారితీసేదనీ. సి ఎల్,ఎల్, ఆర్ పి, కింద, కనీసం 51% రుణం ఉన్న రుణదాతలు పరిష్కార ప్రక్రియను ప్రారంభించవచ్చుననీ. అది కూడా న్యాయస్థానం వెలుపల సెటిల్‌మెంట్‌లను కూడా చేర్చవచ్చునన్నారు. ఈ సమయ–బద్ధమైన ప్రక్రియ, సుమారు 150 రోజుల్లో పూర్తవుతుందని భావిస్తున్నారనీఈ నేపథ్యంలో ఇది ఆలస్యాన్ని తగ్గిస్తుందనీ, ఖర్చులను తగ్గిస్తుందనీ, రికవరీ రేట్లను మెరుగుపరుస్తుందనీ.. రెండవది, గ్రూప్ ఇన్సాల్వెన్సీ ఫ్రేమ్‌వర్క్ మునుపటి వ్యవస్థలోని ప్రధాన లోపాన్ని పరిష్కరిస్తుందన్నారు. గతంలో ఒకే కార్పొరేట్ సమూహంలోని కంపెనీలు విడివిడిగా పరిష్కరించబడేని పేర్కొన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ... తరచుగా విచ్ఛిన్నమైన ఫలితాలకు, విలువ నష్టానికి దారితీసేవన్నారు. ఐతే ఈ సవరణ బిల్లు వల్ల కొత్త ఫ్రేమ్‌వర్క్ అనుసంధానిత సంస్థలను సమన్వయంతో పరిష్కరించడానికి అనుమతిస్తుందన్నారు. అదేవిధంగా..విదేశాల్లో ఉన్న ఆస్థుల పునరుద్ధరణ వేగవంతం చేయడం, పెట్టుబడిదారులకు నమ్మకాన్ని పెంచడం, విశ్వసనీయమైన ప్రపంచ పెట్టుబడి కేంద్రంగా భారత్ స్థానాన్ని బలోపేతం చేయడం ఈ బిల్లు లక్ష్యమన్నారు. ఈ బిల్లు ద్వారా తీసుకురాబడిన కొన్ని కీలక సవరణలను నేను హైలైట్ చేయాలనుకుంటున్నానని తెలిపిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., మొదట, 20--25 నిబంధనల ప్రకారం, లిక్విడేషన్ దశలో మొరటోరియంను పొడిగించారనీ.., ఇంతకుముందు, లిక్విడేషన్ ప్రారంభమైన తర్వాత, మొరటోరియం ముగిసిపోయేదనీ..,, ఇది అనేక చట్టపరమైన చర్యలకు, తీవ్రమైన విలువ కోతకు దారితీసిందని గుర్తుచేశారు. ఈ సంస్కరణలు ప్రశంసనీయమని , ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కోడ్ ఆలస్యాన్ని తగ్గిస్తుందని, సంస్థాగత సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుందని, మెరుగైన అమలును నిర్ధారిస్తుందని తనకు ఖచ్చితంగా తెలుసునని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు...

# ఎస్ఐ బి అశోక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ వి ఎస్ సంఘ నాయకులు



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం చెల్పూర్ శ్రీ వినాయక శ్రీనివాస వెల్ఫేర్ సొసైటీ చెల్పూర్ బస్టాండ్ వ్యవస్థాపక అధ్యక్షులు అయిత రమేష్ అధ్యక్షులు పి.కిరణ్ ఆధ్వర్యంలో నూతనంగా గణపురం కు వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ బి.అశోక్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మూదురుకొల్ల రమేష్ దుంప నర్సయ్య ఎడ్ల శ్రీనివాస్ ముప్పిడోజు శ్రీనివాస్ చక్రపు వెంకటేశ్వర్లు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శంకర్ కోశాధికారి పాత రవీందర్ సహాయ కార్య దర్శులు హైగ్రీవ చారి పట్టెం బద్రయ్య ప్రచార కార్యదర్శి కునారపు రఘు పాల్గొన్నారు.. అనంతరం ఇటీవల తిరుపతి లో జాతీయ అవార్డు తీసుకున్నందుకు గాను దుంప నర్సయ్య ను ఎస్సై సమక్షంలో శ్రీ వినాయక శ్రీనివాస వెల్ఫేర్ సొసైటీ చెల్పూర్ తరపున సన్మానం చేయడం జరిగింది

# తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ జాయింట్ సెక్రెటరీగా వేముల కిరణ్ గౌడ్



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ జాయింట్ యాక్షన్ కమిటీ డివిజన్ జాయింట్ సెక్రెటరీగా మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన వేముల కిరణ్ గౌడ్ నియమితులయ్యారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన యూనియన్ సమ్మెలో భాగంగా ఆయనను నియమించినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వేముల కిరణ్ గౌడ్ మాట్లాడారు. తనపై నమ్మకంతో ఈ బృహత్తరమైన బాధ్యతలను అప్పగించిన యూనియన్ నాయకుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా 22 మందికి ఉద్యోగాలు



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో విద్యార్థుల ఉపాధి అవకాశాలను పెంపొందించే ఉద్దేశంతో నిర్వహించిన జాబ్ మేళా విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. బైరి సత్యనారాయణ అధ్యక్షత వహించగా, ప్లేస్మెంట్ సెల్ అధికారి ఎం.ఎం.కె. రహీముద్దీన్ ఆధ్వర్యంలో టీ. సందీప్ మరియు కరుణాకర్ బృందం ప్లేస్మెంట్ డ్రైవ్‌ను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో సుమారు 56 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, ఇంటర్వ్యూలు, నైపుణ్య పరీక్షలు మరియు ఎంపిక ప్రక్రియల అనంతరం 22 మంది విద్యార్థులు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. బైరి సత్యనారాయణ మాట్లాడుతూ నిరుద్యోగులు, విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ప్లేస్మెంట్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే ఉపాధి



అవకాశాలు మరింత విస్తరిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జీ కే హ్యూమన్ రిసోర్స్ సంస్థ ప్రతినిధి టి. సందీప్ మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులకు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి ప్రధాన నగరాల్లోని అకాడ్ పవర్, టాటా ఎలక్ట్రానిక్స్, ఫాక్సికాన్ వంటి ప్రముఖ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. కళాశాల ప్లేస్మెంట్ సెల్ ఆఫీసర్ ఎం.ఎం.కె. రహీముద్దీన్ మాట్లాడుతూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని, గ్రామీణ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు కొనసాగుతాయని, భవిష్యత్తులో మరిన్ని ఉపాధి శిక్షణా కార్యక్రమాలు, కెరీర్ గైడెన్స్ సెషన్లు, జాబ్ మేళాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎస్. కమలాకర్, డాక్టర్ ఎం. సోమయ్య, డాక్టర్ ఎం. రాంబాబు తోపాటు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు, సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి సూపరింటెండెంట్ షోకాజ్ నోటీస్ జారీ

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




**భూపాలపల్లి, నేటిధాత్రి:** ఎమ్మారై యంత్రం ఏర్పాటుకు అవసరమైన విద్యుత్తు సరఫరా పనుల్లో జాప్యంపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం జిల్లా ప్రధాన ఆసుపత్రిని సందర్శించి ఎమ్మారై పరికరం, డయాలసిస్ కేంద్రం ఏర్పాటు వనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో ఎమ్మారై యంత్రం ఏర్పాటు కోసం అవసరమైన విద్యుత్ సౌకర్యాల కల్పనలో జరుగుతున్న జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల పర్యవేక్షణలో నిర్లక్ష్యం ఉన్నట్లు గమనించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ విధులకు గైర్హాజరు కావడంపై షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. ఎమ్మారై యంత్రం ఏర్పాటు పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఆర్డిఓను పర్యవేక్షణ సంబంధిత అధికారిగా నియమించామని తెలిపారు. విద్యుత్ సరఫరా ఏర్పాటుకు అవసరమైన పరికరాలను ఇప్పటికీ సమకూర్చకపోవడంపై కలెక్టర్ ప్రశ్నిస్తూ, ఈ విధంగా కొనసాగితే పనులు పూర్తి కావడానికి ఇంకా ఎన్ని రోజులు పడుతాయని అసహనం వ్యక్తం చేశారు. యంత్రం ఏర్పాటు అవశ్యకతను దృష్టిలో ఉంచుకుని ఈ నెలాఖరు వరకు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప పర్యవేక్షకులు డా వెంకటరత్నం, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా రాజేష్, టిజిఎంఎస్ ఐడిసి ఏఈ రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ నిరుద్యోగ యువతకు దరఖాస్తుల ఆహ్వానం

**ఏప్రిల్ 2 తారీకు వరకు గడువు పొడిగింపు**

**జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఇందిరా**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్, హైదరాబాద్ ద్వారా 2025–26 ఎస్సీ యాక్షన్ ప్లాన్ కింద జిల్లాలో అర్హత కలిగిన ఎస్సీ నిరుద్యోగ యువత కోసం అమలు చేస్తున్న ఎస్సీ యాక్షన్ ప్లాన్ (2025–26) పథకాలకు దరఖాస్తులు చేసుకునేందుకు ఏప్రిల్ 2 వరకు గడువు పొడిగించినట్లు భూపాలపల్లి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఇందిరా ఒక ప్రక టనలో తెలిపారు. బ్యాంకు లింకేజీ ఉన్న పథకాలు రెండు ద్విచక్ర వాహనాలు, ఈవీ మూడు చక్రాల వాహనాలు, వ్యవసాయంలో అగ్రి డ్రోన్ సర్వీసులు, అగ్రి మిషనరీ కామన్ హైరింగ్ సెంటర్, సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్, పశు సంవర్ధక పథ కాల్లో పాడి పశువులు పొందడానికి దరఖాస్తు చేసు కోవాలన్నారు. ఉ ద్యానవన పథకాలు మల్బరీ సాగు, కిసాన్ నర్సరీ, కూరగాయలు, ఆయిల్పామ్ సాగు చేసుకోవచ్చన్నారు. బ్యాంకు లింకేజీలేని పథకాలు బోర్వెల్స్, సబ్మెర్సిబుల్ పంపుసెట్లు, సబ్మెర్సిబుల్ పంపుసెట్లు పైపులైన్, సర్వీసు కలెక్షన్ ఛార్జీలు, ఓఆర్పి లైన్(రూ. 1.50 లక్షల వరకు) పొందవచ్చ న్నారు. అర్హులైన వారు గడువులోపు ఎస్సీ కార్పొరే షన్ అధికారిక పోర్టల్ ాదీవీమీ శీఅశ్రీఱఅవ జూశీత్ష్మీశ్రీ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండలాలు మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఇందిరా విజ్ఞప్తి చేశారు.

# అంగన్వాడీ కేంద్రాల సమస్యల పట్ల మంత్రి సీతక్కకు వినతి



**అంగన్వాడీ కేంద్రాల్లో ఒకపూట బడి జీవో విడుదల చేయాలి... మంత్రి సీతక్కను కలిసిన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రతినిధులు**

**హైదరాబాద్, నేటిధాత్రి:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో వేసవికాలం దృశ్య ఒకపూట నిర్వహణ కోసం జీవో విడుదల చేయాలని కోరుతూ హైదరాబాద్ ప్రజా భవన్‌లో మహిళా అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (బియార్టీయు) రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి నేతృత్వంలోని ప్రతినిధి బృందం కలిసి వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం త్వరలో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని, ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా అంగన్వాడీ కేంద్రాలకు కూడా ఒక పూట నిర్వహణ కోసం జీవో జారీ చేయాలని కోరారు. అలాగే మే నెలలో టిహెచ్ఆర్ ఇవ్వడానికి అనుమతి ఇచ్చి మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలని అన్నారు. 2024–25 సంవత్సరంలో రిటైర్మెంట్ అయిన టీచర్స్ మరియు హెల్పర్స్‌కు రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ మరియు ఆయా పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అంగన్వాడీ టీచర్స్‌కు 18 వేల వేతనం అమలు చేయాలని కోరారు. మంత్రి సీతక్కను కలిసిన అనంతరం మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో జేడీ అడ్మిన్ అకేశ్వర్ రావు, జేడీ మోతిని కలిసి సమస్యలపై చర్చించారు. మంత్రి మరియు అధికారులను కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. రమా తార, కోశాధికారి ఎం. వేదవతి, రాష్ట్ర నాయకులు ఎల్లమ్మ, రజిత, శిరీష పాల్గొన్నారు.

# వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ ముందు బైఠాయింపు



**బీ ఆర్ ఎస్ నేతల అరెస్టు కు నిరసనగా.... అరెస్టు ఆయన వారిని మాజీ మంత్రి పరామర్శ**

**వనపర్తి, నేటిధాత్రి:** అక్షర స్కూల్ లో మైనారిటీ బాలిక పై అత్యాచారం జేరిగిన సంఘటనపై వివరాలు సేకరించా దానికి బీ ఆర్ ఎస్ నాయకులు వెళ్లారని జిల్లా బీ ఆర్ ఎస్ అధ్యక్షులు గట్టు యాదవ్ పట్టణ అధ్యక్షుడు పలస రమేష్ గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ వాకిటి శ్రీదర్ విలేకరులతో చెప్పారు మీడియా సెల్ ఇంచార్జీ నాయకులు నందిమల్ల.అశోక్, చీర్ల.చందర్,మెకానిక్.శ్రీను మరో 6మందిపై పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ పోలీస్ స్టేషన్ ముందు నిరసన చేపట్టారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారి కి అన్యాయం జేరిగిన సంఘటనపై కాంగ్రెస్ పార్టీ నిందితున్ని అక్షర పాఠశాల యాజమాన్యాన్ని కాపాడుతున్నారని ఎం.ఎల్.ఏ బీ ఆర్ ఎస్ నాయకులను అరెస్ట్ చెయి శీచారని చెప్పారుప్రభుత్వపరంగా బాధిత బాలికకు వారి ,కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షములో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమంచేపడతామని బీ ఆర్ ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజశేఖర్ గౌడ్, పెద్దిరాజు, కాగితాల లక్ష్మీనారాయణ, ఉంగ్లం తిరుమల్ మున్సిపల్ కౌన్సిలర్లు మురళి సాగర్ శ్రీకర్ గౌడ్ చింటూ సమద్ స్టార్ రహీం, హేమంత్ ముదిరాజ్, జోహార్ హుస్సేన్, సూర్యవంశం గిరి, యుగంధర్ రెడ్డి, చిట్యాల రాము,సి.పి.ఎం నాయకులు పరమేశ్వరా చారి , సి.పి. ఐ నాయకులు గోపాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు ఈసందర్భంగా పోలీస్ స్టేషన్ లో మాజీ మంత్రి అరెస్ట్ అయిన బీ ఆర్ ఎస్ నేతల ను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాజీ ఏ జి పి న్యాయ వాది శశి భూషన్ పరామర్శించారు

# వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుల ఎన్నికలు



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుల ఎన్నికల పోటీలో కిరణ్ కుమార్ మోహన్ కుమార్ యాదవ్ ప్రధాన కార్యదర్శిగా బాల నాగయ్య వెంకటరమణ పోటీలో ఉన్నారని ఎన్నికల అధికారి సీనియర్ న్యాయవాది అయిత కృష్ణ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు మొత్తం ఓట్లు 177 దాదాపు 85 శాతం పోలింగ్ జేరిందని చెప్పారు బార్ అసోసియేషన్ ఎన్నికలకు ఏం రాహుల్ రాజు పర్యవేక్షకులుగా వ్యవహరించారని చెప్పారు బార్ అసోసియేషన్ కమిటీని ఎన్నికల అభ్యర్థుల కౌంటింగ్ తర్వాత ప్రకటిస్తామని తెలిపారు వనపర్తి బార్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు సహకరించినందుకు న్యాయవాదులకు బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారి అయిత కృష్ణ మోహన్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు

# మదీనగూడ కల్లం అంజిరెడ్డి విద్యాలయంలో విద్యార్థులకు అవగాహన సదస్సు



డ్రగ్స్ , సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి: సి.ఐ. శివప్రసాద్

**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** మదీనగూడలోని కల్లం అంజి రెడ్డి విద్యాలయంలో గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మియాపూర్ సి.ఐ. శివప్రసాద్, ఎస్.ఐ. మల్లేష్ ముఖ్య అతిథులుగా హాజరై, ప్రస్తుత సమాజంలో యువత ఎదుర్కొంటున్న సవాళ్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. మాదకద్రవ్యాల నివారణ: డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని సి.ఐ. శివప్రసాద్ సూచించారు. మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాల గురించి హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రాణ రక్షణకు హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించడం అత్యవసరమని పేర్కొన్నారు. పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్.ఐ. మల్లేష్ తెలిపారు. కేవలం డబ్బు పట్ల ఉండే అతి ఆశ వల్లే చాలామంది సైబర్ మోసాలకు గురవుతున్నారని, అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి విజయలక్ష్మి గారి పర్యవేక్షణలో జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలను పోలీసులు నివృత్తి చేశారు.

# వరికోల్ గ్రామంలో ఫంక్షన్ హాల్, శివాజీ విగ్రహ ఆవిష్కరణ ప్రారంభోత్సవ కార్యక్రమం



**నడికూడ, నేటిధాత్రి:** మండలంలోని వరికోల్ గ్రామ సర్పంచ్ దొగ్గేల కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి మాట్లాడుతూ శుక్రవారం వరికోల్ గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం, మా చిరకాల స్వప్నమైన ఎస్ ఆర్ ఎల్ నూతన ఫంక్షన్ హాల్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సహకారం తో పూర్తి చేసుకుని ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవము, శివాజీ విగ్రహ ఆవిష్కరణ కోసం ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా సీతారాముల వారి కళ్యాణము అనంతరం మహా అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, పరకాల మాజీ ఏమ్మెల్యే చల్లా ధర్మా రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ రాష్ట్ర అధ్యక్షులు నాగుర్ల వెంకన్న పాల్గొనడం జరుగుతుందన్నారు. కావున వివిధ గ్రామాల సర్పంచులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, యువజన నాయకులు, ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ మురాల భుజంగరావు, బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు పోశాల అశోక్ గౌడ్, వార్డు మెంబర్లు పిట్ట మల్లేష్, నేరెళ్ల కరుణాకర్, పర్శ ఎల్లస్వామి, గజ్జి తిరుపతి, కురుమిల్ల శ్రీనివాస్, కురిమిల్ల శ్రీనివాస్, పర్శ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడలు



**నడికూడ, నేటిధాత్రి:** మండలంలోని అన్ని గ్రామాల యువ క్రీడుకారులను ప్రోత్సహించే విధంగా పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30-03-2026 రోజున కౌకొండ గుట్టలలో గల గ్రౌండ్ లో నడికూడ మండల యువతలో క్రీడాస్ఫూర్తిని నింపి మంచి బాటలో నడిచేల నడికూడ ప్రీమియర్ లీగ్ (ఎన్ పి ఎల్) ని నిర్వహించడం జరిగితుంది. ఈ టోర్నీ కి ఆర్గనైజర్స్ గా సుహిధర్ చంద్ర, రామంచ రాజేందర్ (పోచంపల్లి ఫౌండేషన్ సభ్యులు) బాధ్యత తీసుకొని క్రీడలను నిర్వహిస్తున్నారు, కావున మండలం కేంద్రంలోని యువత అధికసంఖ్యలో పాల్గోని నడికూడ ప్రీమియర్ లీగ్ ను విజయవంతం చేయవలసిందిగా తెలియపరుస్తున్నాము. ఈ కార్యక్రమం లో ఆర్గనైజర్స్ పోచంపల్లి ఫౌండేషన్, సుహిధర్ చంద్ర రామన్ రాజేందర్, అన్ని గ్రామాల కెప్టెన్లు దుప్పటి లడ్డు, శనిగరపు లడ్డు, తిప్పరపు సుధీర్, మార్త ఉదయ్, గోనెల అజయ్, పసులు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో రీడింగ్




రూమ్ ను ప్రారంభించిన కలెక్టర్‌లి



**నర్సంపేట, నేటిధాత్రి:** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రీడింగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ప్రారంభించారు. గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ అనిత మురళి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూవిద్యార్థుల్లో పఠన అలవాటును పెంపొందించేందుకు గ్రంథాలయులు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. పుస్తకాలు మనిషి జీవితాన్ని మార్చగల శక్తి కలిగినవని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా గ్రంథాలయాల్లోని విభిన్న విషయాల పుస్తకాలను చదివి తమ ఆలోచన శక్తిని, జ్ఞానాన్ని విస్తరించుకోవాలని సూచించారు. గ్రంథాలయాలు కేవలం పుస్తకాల నిల్వగదులు మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి, సృజనాత్మకత పెంపొందించడానికి మార్గదర్శక కేంద్రాలుగా నిలుస్తాయని తెలిపారు. ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో చదవడానికి కొంత సమయం కేటాయించి, ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని తమ జ్ఞానాన్ని విస్తరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి రంగా నాయుడు, మండల ప్రత్యేక అధికారి బాలకృష్ణ, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, తహసీల్దారు అబిడ్ అలీ, మండల అభివృద్ధి అధికారి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్మ్మతుల కారణంగా రెండు రోజులు మిషన్ భగీరథ నీరు నిలిపివేత



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ పట్టణం లోని మైపిల్ హోటల్ సమీపంలో మిషన్ భగీరథ పైపు లైన్ లికేజీ కారణంగా రెండు రోజులు మిషన్ భగీరథ నీళు నిలిపివేయడం జరుగుతుంది అని మిసన్ భగీరథ డి ఈ నాగేంద్ర బాబు ఒక ప్రకటనలో తెలిపారు జహీరాబాద్ పట్టణం మరియు మండలం, మొగుడంపల్లి మండలాల ప్రజలకు తెలియజేయునది ఏమనగా మరమ్మత్తు పనులు జరుగుతున్న కారణంగా శుక్రవారం మరియు శనివారం 2 రోజుల పాటు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా నిలిపివేయబడుతుంది. కాబట్టి సంబంధిత మండలాల ప్రజలందరూ ముందుగానే తగినన్ని నీటిని నిల్వ చేసుకొని సహకరించవలసిందిగా కోరారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్.



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండల కేంద్రానికి చెందిన శ్రీపతి గణేష్, వీణా దంపతుల కూతురు అయిన అద్విత మొదటి పుట్టిన రోజు వేడుకకి హాజరై చిన్నారినిలి ఆశీర్వదించిన బిజెపి చిట్యాల మండల అధ్యక్షుడు చిట్యాల సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, వారిలి లివెంట పేరుమండ్ల రాజు, బుర్ర సురేష్, బుర్ర రాహుల్, గుండా మణికుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 30న కొత్తగూడెంలో ధర్నాను విజయవంతం చేయాలి




ఏఐటీయూసీ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు సీతారామయ్య కొరిమి రాజ్ కుమార్

**భూపాలపల్లి, నేటిధాత్రి:** సింగరేణిలో గతం కంటే రాజకీయ జోక్యం ఆర్థిక అరాచకత్వం మితిమీరి పోయిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సింగరేణి పరిరక్షణ సాధనకై ఈనెల 18న ప్రారంభమైన సింగరేణి బస్ జాత యాత్ర భూపాలపల్లి జిల్లా కు చేరుకోవడం జరిగింది. అందులో భాగంగా జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాసిరెడ్డి సీతారామయ్య కొరిమి రాజ్ కుమారులు మాట్లాడుతూ.. సింగరేణి యాజమాన్యం ఈ ప్రభుత్వం అనేక స్ట్రక్చర్ మీటింగులో ఒప్పుకున్న ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. అనేక రోజులుగా ఎదురు చూస్తున్న మెడికల్ బోర్డు విధానాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో విఫలమైందని అన్నారు. విజిలెన్స్ కేసుల పరిష్కారం, మెడికల్ ఫిట్ అయిన 300 మందికి పోస్టులు ఇవ్వాలని, అదేవిధంగా కార్మికుల సొంతింటి కల నెరవేర్చడం కోసం మాట ఇచ్చిన యాజమాన్యం అమలు చేయడంలో విఫలమైందని వివరించారు. పెరిక్స్ పై ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలని కోరడం జరిగిందని, డిస్మిస్ కార్మికుల కు మరొకసారి అవకాశం ఇవ్వాలని గుర్తింపు సంఘంగా అడగడం జరిగిందని, అది అమలు చేయడంలో యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అదేవిధంగా సింగరేణిలో నూతన గనులు రాకుంటే సింగరేణి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని నూతన గనులు ఏర్పాటు చేయాలని, అనేక కార్మిక సమస్యలపై యాజమాన్యానికి విన్నవించిన వాటిని పరిష్కరించడంలో విఫలమైందని మండిపడ్డారు. కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సింగరేణి పరిరక్షణ కోసం సింగరేణి సేవ్ యాత్రను చేపట్టడం జరిగిందని తెలిపారు. 18 నుండి నిర్వహిస్తున్న ఈ యాత్ర 30న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున వంటవార్పు, ముట్టడి, మహా ధర్నా కార్యక్రమం నిర్వహించి నిరసన తెలియజేస్తామని తెలిపారు. ఈనెల 30 వరకు కార్మిక సమస్యలు పరిష్కారం కాకుంటే అన్ని జాతీయ సంఘాలు ఏకమై మరో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు నిర్వహించే నిరసన వంటవార్పు కార్యక్రమానికి భూపాలపల్లి నుండి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సీతారామయ్య, రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ సెంట్రల్ కమిటీ డిప్యూటీ సెక్రటరీలు వీరభద్రయ్య, వైవి రావు, ముష్కే సమ్మయ్య, మడ్డి ఎల్లయ్య , ఏ ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, ఆసిఫ్ పాషా, జి శ్రీనివాస్, నూకల చంద్రమౌళి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల ధర్నా



తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ నాయకులు సురేందర్ రెడ్డి మోత్కూరి కోటి

**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి డివిజన్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వరంగల్ ఉమ్మడి జిల్లా జేఏసీ కన్వీనర్ యాళ్ల సురేందర్ రెడ్డి ధర్నా కార్యక్రమాలు పాల్గొనడం జరిగింది ఈ ధర్నాలో ఆర్టిజన్, అన్‌మాన్, స్పాట్ బిల్లర్స్, ఎస్‌పీఎంలు ఇతర పీస్‌రేట్ కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల ప్రధాన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ మంత్రి పట్టి విక్రమార్క కార్మికుల సమస్యను పరిష్కరించాలి అని వారు అన్నారు ఆర్టిజన్ కార్మికులను వారి విద్యార్హతలను బట్టి వెంటనే కన్వర్షన్ చేయాలి ఏపీఎస్ఈబి నిబంధనలు పూర్తిగా అమలు చేయాలి ఒకే సంస్థలో సంవత్సరాలుగా పని చేస్తున్న అన్‌మాన్ కార్మికులను ఆర్థిక ఆర్టిజన్‌గా గుర్తించాలి కార్మికులకు శాశ్వత పరిష్కారం కల్పించాలి కార్మికులు సంస్థ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారికి సరైన గుర్తింపు లేకపోవడం బాధాకరం అని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర్నా అనంతరం డివిజన్ ఇంజనీర్ కి కార్మికుల సమస్యలను వివరించి మెమోరండం ఇవ్వడం జరిగింది. అనంతరం ఉమ్మడి డివిజన్ కమిటీ భూపాలపల్లి ఆధ్వర్యంలో టీవీఏఈ జేఏసీ నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో చైర్మన్‌గా -- నాగుల తిరుపతి రెడ్డి కన్వీనర్స్‌గా -- మోత్కూరి కోటి, తిప్పారపు రాజు కో-కన్వీనర్స్‌గా -- సమ్మయ్య, జన రవీందర్ కో-చైర్మన్‌గా -- బత్తుల రాజేందర్ వైస్ చైర్మన్‌లుగా -- జి. సుదర్శన్, ఎల్. రాజయ్య జాయింట్ సెక్రటరీగా -- వేముల కిరణ్ కోశాధికారిగా -- హరిచంద్రనూతన జేఏసీ కమిటీ ఏర్పాటుతో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి, కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే, రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఏప్రిల్ 7న "చలో వరంగల్" కార్యక్రమం నిర్వహించి, అవసరమైతే సమ్మెలోకి వెళ్లే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ధర్నా అనంతరం టీవీఏఈ జేఏసీ జయశంకర్ భూపాలపల్లి ఉమ్మడి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాబోయే సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంటేరు మల్లయ్య, ఎండి అక్షావాలి, భాస్కర్ చారి, విజేందర్, రామయ్య తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీగా గుండు సాయిలు గౌడ్





యాదగిరిగుట్ట ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఆటో యూనియన్ అధ్యక్షులు గుండు సాయిలు గౌడ్ నీ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీగా నియామకం.

**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఆటో యూనియన్ రాంపల్లి రజనీకాంత్ గర్లా ఆధ్వర్యంలో మా మిత్రుడు గుండు నరసింహ గౌడ్ గారికి కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా సెక్రెటరీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారిని ఈరోజు ఘనంగా సన్మానించడం జరిగింది అదేవిధంగా మా ఆటో యూనియన్ నుండి పై స్థాయికి వెళ్లడానికి కృషిచేసిన ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్లా ఐలన్న గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నం మా ఆటో కార్మికులపై మీరు చూపిస్తున్న ప్రేమని మేము ఎన్నడు మరువలేమన్న మీకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్న అని బీర్లా ఐలయ్య గారికి కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న అధ్యక్షులు గుండు సాయిల్ గౌడ్, రాంపల్లి రజనీకాంత్ గౌడ్, మోహన్ నాయక్, కంసాని శ్రీహరి, జమాల్, ఎల్లా గౌడ్, రజనీకాంత్, చాంద్ పాషా, సత్యం గౌడ్, మంగు నాయక్, జహంగీర్, గుండు మధు, సాయి, కందుకూరు మధు, వాటర్ మధు, నగేష్ తదితర ఆటో డ్రైవర్స్ పాల్గొనడం జరిగింది.

# డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు



చెన్నూరు సిఐ బన్సీలాల్

**మంచిర్యాల, నేటిధాత్రి:** రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతపై డ్రైవర్లకు అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం చెన్నూరు సిఐ బన్సిలాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మంచిర్యాల డీసీపీ భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వరులు సందర్శించి డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో స్పష్టమైన చూపు అత్యంత ముఖ్యమని, ప్రతి డ్రైవర్ సమయానుకూలంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అదేవిదంగా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించవలసిన నిబంధనలను వారికి వివరించారు. ఈ శిబిరంలో సుమారు 150 మంది ఆటో, టాక్సీ డ్రైవర్లు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 24 మందికి ఉచితంగా కళ్లద్దాలు అందించగా, 5 మందిని కంటి శస్త్రచికిత్స కోసం ఎంపిక చేసి పంపించారు.




గాంధీ చౌక్‌లో "చలి వేంద్రం" ప్రారంభం

వేసవిలో ప్రజలకు చల్లని తాగునీటి సదుపాయం. గాంధీ చౌక్ వద్ద డీసీపీ భాస్కర్, ఏసీపీ వెంకటేశ్వరులు సమక్షంలో చెన్నూర్ పట్టణ పోలీసులు చలి వేంద్రం ను ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని చుట్టు ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ పట్టణ ఎస్సై లు శ్యాంపటేల్, సుబ్బారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్యంతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి యాదగిరి శేఖర్ రావు



**రామడుగు, నేటిధాత్రి:** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని శ్రీప్రగతి పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఉత్కర్ష్ 26 పేరుతో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ట్రస్మారాష్ట్ర ముఖ్య సలహాదారులు యాదగిరి శేఖర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఒక లక్ష్యంతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తరగతి గదులలో తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. అనంతరం కరస్పాండెంట్ అన్నదానం రాధాకృష్ణ




మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో గత ముప్పై ఏడు సంవత్సరాలుగా ప్రగతి విద్యాసంస్థను ఆదరిస్తున్న తల్లిదండ్రులకు, పూర్వ విద్యార్థులకు, వివిధ గ్రామాల ప్రజలకు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రస్తుత రోజులకు అనుగుణంగా శ్రీప్రగతి పాఠశాలను తీర్చిదిద్దడం జరుగుతుందని, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంలో ఎల్లప్పుడూ శ్రీప్రగతి ముందుంటుందని ఈసందర్భంగా తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ఆలపించిన సాంస్కృతిక కార్యక్రమాలు అక్కడకు వచ్చిన ప్రజలను, విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో గోపాలరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి, గ్రామ సర్పంచ్ ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్, మండల విద్యాశాఖ అధికారి రంగనాథ శర్మ, పాఠశాల డైరెక్టర్లు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వేముల పల్లి సుబ్బారావు

▶▶ గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వేముల పల్లి సుబ్బారావు



**నర్సంపేట, నేటిధాత్రి:** భద్రాద్రి కొత్తగూడెంలోని గీతాంజలి పబ్లిక్ స్కూల్ నందు ఈనెల 29వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం మరియు వరంగల్ జిల్లాల స్థాయి చెస్ పోటీలు లో నిర్వహించినట్లు గీతాంజలి విద్యా సంస్థలు చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు తెలిపారు ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు 30 ట్రోఫీలతో పాటు ప్రతి ఒక్క క్రీడాకార్డుకి మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ అందజేయున్నట్లు తెలిపారు. ఈ చెస్ క్రీడలో పాల్గొనేందుకు 15 మంది బాలికలకు 15 మంది బాలురకు, అందులో అండర్ 15 అండర్ 12 అండర్ 9 విభాగంలో వారికి బహుమతులను అందజేస్తారు. ఈ పోటీలు స్విస్ లీగ్ పద్ధతిలో జరుగుతాయని ఇంటర్నేషనల్ చెస్ ప్లేయర్ సిహెచ్ గోపికృష్ణ తెలిపారు. క్రీడలో పాల్గొనే వారు 9440162749,9182225496 చేరవాణి నెంబర్లకు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు మధ్యాహ్నం భోజనం కల్పిస్తామని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు తమ ఓన్ చెస్ బోర్డ్స్ ను తమ వెంట తీసుకురాగలరన్నారు. ఆదివారం ఉదయం 9 గంటల లోపు భద్రాద్రి కొత్తగూడెం పట్టణం గౌతమ్ నగర్ గీతాంజలి పబ్లిక్ స్కూల్ రావాల్సిందిగా కోరారు. ఈ పోటీలలో ఓడిపోయిన గెలిచిన ప్రతి ఒక్కరు 5 రౌండ్లు ఆడవలసిందిగా చెస్ కోచ్ సీహెచ్ బిశ్వజిత్ కృష్ణ తెలిపారు.

# ఎమ్మెల్యే సహకారంతో పట్టణాన్ని పారిశుద్ధ్యంగా తీర్చిదిద్దుతాం

▶▶ మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్



**నర్సంపేట, నేటిధాత్రి:** ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో నర్సంపేట పట్టణాన్ని పూర్తిస్థాయిలో పారిశుద్ధ్యంగా, అభివృద్ధి దిశగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ తెలిపారు. బుధవారం మున్సిపల్ యంత్రాంగంతో కలిసి 24వ వార్డులో పర్యటించారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, స్థానిక వార్డు కౌన్సిలర్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని



రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులో ఎమ్మెల్యే సహకారంతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పారిశుద్ధ్యం, మెరుగైన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి పనులను వారు సమీక్షించారు. రానున్న వేసవికాలంలో నీటి ఎద్దడి సమస్య రాకుండా అవసరమైన చోట కొత్త బోర్లు త్రవ్వించి మోటర్లు అమర్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా వార్డులోని జీడయ్యపల్లె ప్రాథమిక పాఠశాలను పరిశీలించి, పాఠశాలకు అవసరమైన నిధులు కేటాయించి మెరుగైన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలోని ప్రతి వార్డును పారిశుద్ధ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ అయూబ్ ఖాన్, 24వ వార్డు కాంగ్రెస్ కార్యకర్తలు,వార్డు ప్రజలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడిగా ఆత్కూరి శ్రీకాంత్

**భూపాలపల్లి, నేటిధాత్రి:**

జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి...

మారపల్లి మల్లేష్ మాట్లాడుతూ పార్టీ భూపాలపల్లి జిల్లా కమిటీ సభ్యుడిగా ఆత్కూరి శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బందు క్రాంతి, బందు సుజాత స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# సీతారాముల కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి



**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ మండలం రామారావు పేట గ్రామంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుపుట కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ పులి రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హనుమాన్ ఆలయాన్ని ముందుగా శుద్ధిచేసి నూతన రంగులతో అలంకరించి సీతారాముల కళ్యాణం కొరకు 10,116 రూపాయలు అందించినట్లు వారు తెలిపారు. అలాగే హనుమాన్ భక్తుల కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్‌కు కృతజ్ఞతలు



▶▶ 22వ వార్డు కౌన్సిలర్ బుర్ర రమాదేవి సదానందం

**భూపాలపల్లి, నేటిధాత్రి:** మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ బుర్ర రమాదేవి – సదానందం గౌడ్ గణేష్ చౌక్ ప్రాంత పునర్వైభవం కోసం చేస్తున్న కృషికి తొలి విజయం లభించింది. ఈ ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలు, వారసంత, బస్టాండ్ పునరుద్ధరించాలని కౌన్సిలర్ గతంలోనే జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది మున్సిపల్ పాలకవర్గం, బుధవారం నాడు గణేష్ చౌక్ నుండి లక్ష్మీ నగర్, శాంతి నగర్, హనుమాన్ నగర్, సి.ఆర్. నగర్ కాలనీల వరకు ఉన్న ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ స్వయంగా ఎర్ర చెరువు ప్రాంతాన్ని సందర్శించి, క్షేత్రస్థాయిలో స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బుర్ర రమాదేవి సదానందం గౌడ్ మాట్లాడుతూ మా వార్డులోని గణేష్ చౌక్ ప్రాంతం వెనుకబడకూడదని మొదట కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చాం వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు పాత గ్రామ పంచాయతీ స్థలంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం బస్టాండ్ ఆటో నగర్ అంగన్‌వాడీ ప్రత్యేక భవనాల ఏర్పాటు చేయాలని అయినా అధికారులకు తెలిపారు

# శ్రీరామనవమికి సీతారామ క్షేత్రం ముస్తాబు...



▶▶ రాములవారి కళ్యాణానికి సర్వం సిద్ధం

▶▶ హాజరుకానున్న పీఠాధిపతులు


**జహీరాబాద్, నేటిధాత్రి:** ప్రకృతి రమణీయత మధ్య ఆకుపచ్చని అటవీ ప్రాంతంలో వెలసిన సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం ఏడాకులపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈనెల 27న సందర్భంగా భక్తులతో కిటకిటలాడనుంది. దేవస్థానానికి వచ్చే భక్తుల కోసం భారీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించడంతో పాటు పల్లకి సేవను ఘనంగా నిర్వహించనున్నారు. మధ్యాహ్నం శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం సుప్రభాతం, తోమాల సేవ, నిత్యార్చనలు, హోమాలు, హరినామ సంకీర్తనలు, అన్నదానం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ఉత్సవాలకు బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి 1008 మహామండలేశ్వరులు సిద్దేశ్వరానందగిరి మహరాజ్, తంగేడు పల్లి కోటి లింగేశ్వర మఠం పీఠాధిపతి 108 శివయోగి శివచార్య మహాస్వామి, కుప్పా నగర్ –చిలేపల్లి మల్లన్న గట్టు ఆశ్రమ పీఠాధిపతి బసవలింగ అవధూత హాజరుకానున్నట్లు తెలిపారు. శ్రీరాముని భక్తులు, హిందూ బంధువులందరూ ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# కేంద్రీయ విద్యాలయం వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు

▶▶ ఓవర్ బ్రిడ్జ్ నిర్మించాలని డిమాండ్... ▶▶ మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు జగదీశ్వర్



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండల పరిధిలోని కేంద్రీయ విద్యాలయం సమీపంలో తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టడం పట్ల ఝరాసంగం మండల్ మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు జగదీశ్వర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఆ ప్రాంతంలో పోలీసులు సిమెంట్ బారికేడ్లు ఏర్పాటు చేసి రహదారిని తాత్కాలికంగా మూసివేశారు. ఈ చర్యల వల్ల ప్రమాదాలు తగ్గే అవకాశం



ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే, నిమ్జ్ పనులు ఇంకా ప్రారంభం కాకముందే ఈ విధమైన రద్దీ నెలకొంటే, పనులు ప్రారంభమైన తర్వాత వాహనాల రాకపోకలు మరింత పెరిగి ప్రమాదాలు అధికమయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు శాశ్వత పరిష్కారంగా ఆ ప్రాంతంలో ఓవర్ బ్రిడ్జ్ నిర్మించాలని జగదీశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు.

# జనసేన నాయకుల పరామర్శ ఆర్థిక సాయం అందజేత.

**చిట్యాల, నేటిధాత్రి:**

భూపాలపల్లి జిల్లా నాయకులు కంకణాల దేవేందర్ ఆదేశాల మేరకు జూకల్ గ్రామంలో జనసేన పార్టీ. కార్యకర్త అయినటువంటి అలమాద్రి రాజు తండ్రి అలమాద్రి సాంబయ్య పరమపదించారు అని విషయం తెలుసుకొని చిట్యాల మండలం జనసేనా పార్టీ కో ఆర్డినేటర్ రమణ కుమార్ వెంటనే స్పందించి రాజు ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారికి తోచిన ఆర్థిక సహాయం



అందించడం జరిగింది వారి వెంటా జనసేన పార్టీ గ్రామ కో ఆర్డినేటర్ అనిల్ అలమాద్రి సురేష్ అలమాద్రి కిరణ్ డబ్బాల నాగరాజు కందికొండ్ నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంధనం కొరత వదంతులు ప్రచారం చేస్తే కఠిన చర్యలు

▶▶ రాజేందర్ రెడ్డి చరాక్ పల్లి ఎస్సై



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మార్చ్ 26: పెట్రోల్, డీజిల్ కొరత వదంతుల్లో వాస్తవం లేదని, ఇంధన సరఫరాపై వదంతులు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాజేందర్ రెడ్డి చరాక్ పల్లి ఎస్సై ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు జిల్లాలో ఇంధన (పెట్రోల్, డీజిల్) కొరత ఉందంటూ సాగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని, ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని, సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను నమ్మి ప్రజలు ఒక్కసారిగా పెట్రోల్ బంకుల వద్దకు చేరుకుని బారులు తీరవద్దని సూచించారు. ఇలాంటి చర్యల వల్ల అనవసరమైన ట్రాఫిక్ సమస్యలు తలెత్తడమే కాకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని ఎస్సై పేర్కొన్నారు.

# అత్నూర్ గ్రామంలో రూ.10 లక్షల సైడ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం అత్నూర్ గ్రామంలో బుధవారం సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం ఎంపీ కోటా కింద మంజూరైన రూ.10 లక్షల నిధులతో ఈ పనులు చేపట్టారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని నాయకులు తెలిపారు. ఈ పనులు గ్రామ అభివృద్ధికి దోహదపడతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ, నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

# గురుకులసెట్ లో వరికోల్ విద్యార్థులు

**నడికూడ,నేటిధాత్రి:** మండలంలోని వరికోల్ గ్రామానికి చెందిన మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో గురుకుల సెట్ లో ఏడుగురు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. గురుకుల సెట్ సాధించిన వారిలో రామంచ అద్విత, కంచరకుంట వర్షిత,రామంచ వర్షిణి,దోగ్గెల లోహిత,నేరేళ్ల గ్రాండ్,ఓనపాకల బ్లెస్సి, చెక్క.రిషీ లు ఉన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.



# ఈ పండు ఎప్పుడైనా తిన్నారా.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?



సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం

### రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్–సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

### గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

### జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.

### బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

### చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

# వేళకు తింటేనే భళా!



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

### టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

### లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%ౌా% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

### డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయులు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%ౌా% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

# ఐదు విటమిన్లు తప్పనిసరి!



ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

### విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

### విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

### విటమిన్ బి9

విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.

### విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా



హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు

కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**



# సత్తువ పిండి

మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



### సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

### అందరి ఆహారం

సత్తుపిండిలో ట్గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయులు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

### ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాఠాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

### మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

# గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి వాముజి,అవిసె గింజలు

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

# ట్రంప్ మూర్ఖానికి ప్రపంచదేశాలు మూల్యం!

- యుద్ధ దాహంతో ప్రపంచాన్ని అగ్నిగుండంగా మార్చిన అమెరికా--ఇజ్రాయిల్
- హోర్ముజ్ కల్లోలం, ఇంధన సంక్షోభం, ఆర్థిక దెబ్బలు... మూల్యం చెల్లిస్తున్న ప్రపంచం



డెస్క్, నేటిధాత్రి:
అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఈ ఏడాది ప్రపంచంలో అతిపెద్ద విలన్లుగా నిలిచాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. తమ యుద్ధ దాహానికి ప్రపంచాన్ని బలితీసుకున్నాయి. ఆయుధ బలం ఉందన్న అహంకారంతో ఇరాన్‌పై విచ్చలవిడిగా బాంబుదాడులు జరిపి ఆ దేశాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. అయితే దాని ప్రతిధ్వనులు గల్ఫ్ దేశాలనూ, అంతర్జాతీయ ఇంధన మార్కెట్లనూ కుదిపేశాయి.
ఈ దాడులతో ట్రంప్ సాధించిందేమిటో ప్రపంచానికి చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది. గతంలో ఇరాక్‌పై దాడి చేసి సద్దాం హుస్సేన్‌ను ఉరితీసిన అమెరికా, ఇప్పుడు ఇరాన్ విషయంలోనూ అదే తరహా అహంకారాన్ని ప్రదర్శించింది. అయితే ఇక్కడ పరిస్థితులు తారుమారయ్యాయి. ఖమేనీ హత్యతో యుద్ధాన్ని త్వరగా ముగిస్తామని భావించిన ట్రంప్ అంచనాలు తప్పిపోయాయి.

## మాటల్లో యుద్ధం... చేతల్లో వెనకడుగు

ఇరాన్‌ను లొంగదీసుకుంటామని మొదట ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, తర్వాత క్రమంగా వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ఒక దశలో "చర్చలు జరుగుతున్నాయి", "ఐదు రోజులపాటు యుద్ధ విరామం" అంటూ ప్రకటనలు చేశారు.
అయితే ఇరాన్ మాత్రం అమెరికాతో ఎలాంటి చర్చలు జరగలేదని, తాము చర్చలకు సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. "మీరు దాడులు మొదలుపెట్టి, మీరు షరతులు పెడతారా?" అంటూ నిలదీసింది. మేమూ షరతులు పెడతామంటూ స్పష్టం చేసింది.
దీంతో ట్రంప్ మాటలకు విశ్వసనీయత లేదని, ఆయన రోజుకో మాట మాట్లాడటమే తన శైలిగా మిగిలిందని మరోసారి రుజువైంది.

## యుద్ధంలో నిజంగా గెలిచింది ఎవరు?

ఇజ్రాయిల్ నష్టపోయిందేమీ పెద్దగా కనిపించకపోయినా, అమెరికా మాత్రం భారీ నష్టం మూటగట్టుకుంది. అంతర్జాతీయంగా ప్రతిష్ఠ దెబ్బతింది. దేశీయంగా వ్యతిరేకత పెరిగింది. ఒక రకంగా చూస్తే, ఈ యుద్ధంలో ఇరాన్ రాజకీయంగా గెలిచిందనే చెప్పాలి. ఎందుకంటే అమెరికా--ఇజ్రాయిల్‌లకు స్పష్టమైన లక్ష్యం లేదు. ఒకసారి ఖమేనీ ప్రభుత్వాన్ని కూల్చేస్తామని, మరోసారి ఇరాన్ అణ్వాయుధ ప్రణాళికను అడ్డుకుంటామని, ఇంకోసారి అమెరికాకు ముప్పు ఉందని...
ఇలా పూటకో మాట చెప్పారు.
అయితే మరోవైపు, తమపై రుద్దిన యుద్ధాన్ని ఎదుర్కొని దేశ సమగ్రతను కాపాడుకోవడం అనే ఒక్కటే స్పష్టమైన లక్ష్యంతో ఇరాన్ రంగంలోకి దిగింది.

## ట్రంప్‌కు స్వదేశంలోనే ఎదురుదెబ్బ

"అంతులేని యుద్ధాలకు ముగింపు పలుకుతా", "అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తా" అంటూ అధికారంలోకి వచ్చిన ట్రంప్, ఇప్పుడు అమెరికాకు అవసరం లేని యుద్ధంలో దేశాన్ని లాగేశారన్న భావన అమెరికన్లలో పెరిగింది.
అమెరికా పౌరులు తాము కట్టిన పన్నులను నెతన్యాహూ కోసం ఎందుకు ఖర్చు చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరగడంతో ట్రంప్‌పై అసంతృప్తి మరింత పెరిగింది.
స్థిరచిత్తం లేని ట్రంప్ మాటలు, చేతలతో అమెరికా అధ్యక్ష పదవి ఓ జోకులా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సర్వేల్లోనూ ఆయన ప్రజాదరణ రోజురోజుకీ పడిపోతోంది. ఈ ఏడాది చివర్లో జరిగే అమెరికా ప్రతినిధుల సభ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి ఇది ప్రతికూల సంకేతంగా మారుతోంది.

## ఖమేనీ హత్య... ఇరాన్‌ను ఒక్కటి చేసింది

ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో ఉన్నతాధికారులతో సమావేశమైన సమయంలో అమెరికా, ఇజ్రాయిల్ అకస్మాత్తుగా బాంబులు కురిపించాయి. ఆ దాడిలో ఖమేనీ మరణించడంతో యుద్ధానికి నాంది పలికింది. అయితే ట్రంప్ ఊహించని పరిణామం ఏమిటంటే... ఖమేనీ హత్య తర్వాత ఇరాన్‌లో అంతర్గత విభేదాలు పక్కకు పోయాయి. ప్రభుత్వంపై ఉన్న అసమ్మతులు కూడా తాత్కాలికంగా మాయమయ్యాయి. దేశ పరిరక్షణ కోసం యావత్ ఇరాన్ ఒక్కటైంది. దేశవ్యాప్తంగా ప్రజలు రోడ్లపైకి వచ్చి ప్రభుత్వానికి మద్దతుగా భారీ ర్యాలీలు నిర్వహించారు. క్షిపణులు, బాంబులు పడుతున్నా కూడా వెనకడుగు వేయకుండా నిలబడటం ద్వారా ఇరాన్ ప్రజలు తమ దేశభక్తిని ప్రదర్శించారు.
అవగాహన లేకుండా ట్రంప్ యుద్ధంలోకి ఇరాన్ బలాబలాలు, భౌగోళిక ప్రాధాన్యం, ప్రాంతీయ మైత్రి బంధాలు --- ఇవేమీ సమగ్రంగా అంచనా వేయకుండానే ట్రంప్ యుద్ధంలోకి దిగారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా సైన్యాధికారులతో సరైన స్థాయిలో సంప్రదింపులు జరగలేదని, ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ నేతృత్వంలోని యూదు లాబీ ఒత్తిళ్లకే ట్రంప్ తలొగ్గారని అమెరికా వర్గాల నుంచే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గల్ఫ్ మొత్తానికి యుద్ధం విస్తరిస్తుందని ట్రంప్--నెతన్యాహూ అంచనా వేయలేదు. కానీ అదే ఇప్పుడు వారి పెద్ద తప్పిదంగా మారింది.

## హోర్ముజ్‌నే బ్రహ్మాస్త్రంగా వాడిన ఇరాన్

ప్రపంచ ఇంధన సరఫరాలో అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఒత్తిడి తెచ్చి, ఇరాన్ తన వద్ద ఉన్న అతిపెద్ద వ్యూహాత్మక ఆయుధాన్ని ఉపయోగించింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా చమురు, గ్యాస్ సరఫరా దెబ్బతింది. ఇంధన ధరలు పెరిగాయి. అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు ఒత్తిడికి గురయ్యాయి. ట్రంప్ దూకుడే ఈ సంక్షోభానికి మూలకారణం అన్న అభిప్రాయం అంతర్జాతీయంగా బలపడుతోంది. ఇప్పట్లో ఈ నష్టాల నుంచి కోలుకోవడం ఏ దేశానికైనా సులువు కాదు.

# తెరుచుకున్న హోర్ముజ్ జలసంధి

### భారత్‌తో సహా మిత్రదేశాలకు సరుకు రవాణాకు అనుమతి



టెహ్రాన్, నేటిధాత్రి:
భారత్‌తో సహా మిత్రదేశాలకు హోర్ముజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. హోర్ముజ్ మార్గం ద్వారా సరుకు రవాణా నౌకల రాకపోకలకు అనుమతి ఇచ్చినట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి తెలిపారు. భారత్, చైనా, రష్యా, ఇరాక్, పాకిస్తాన్‌లకు సరుకు రవాణా సౌకర్యం కల్పించినట్లు సమాచారం. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ హోర్ముజ్ జలసంధిని తెరవాలని కోరిన నేపథ్యంలోనే ఇరాన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.
"హోర్ముజ్ జలసంధిని మూసివేయడం చమురు, గ్యాస్ రవాణాను స్తంభింపజేస్తోంది. ఈ ప్రాంతంలో, వెలుపల పౌరులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు. సంఘర్షణ పరిణామాలను తగ్గించాలంటే పోరాటాన్ని ముగించడమే సరైన మార్గం" అని గుటెర్రెస్ పేర్కొన్నారు.

# అమెరికాను ఎదుర్కొనేలా ఇరాన్ ఎత్తులు

### ఖర్గ్ ఐలాండ్‌లో భారీ మందుపాతరలు, బలగాల మోహరింపు



టెహ్రాన్, నేటిధాత్రి:
ఇరాన్‌కు అత్యంత కీలకమైన ఖర్గ్ ఐలాండ్‌ను లక్ష్యంగా చేసుకుని అమెరికా తన సైనిక కదలికలను పెంచుతోందన్న వార్తల నేపథ్యంలో, ఆ ద్వీపాన్ని రక్షించుకునేందుకు ఇరాన్ అత్యవసర చర్యలు చేపట్టింది.
అమెరికా బలగాలు అక్కడ అడుగు ఎట్టకుండా భారీ స్థాయిలో మందుపాతరలు అమర్చినట్లు అంతర్జాతీయ కథనాలు వెల్లడిస్తున్నాయి. అదేవిధంగా బలగాలను కూడా భారీగా మోహరించినట్లు తెలుస్తోంది.
హోర్ముజ్ జలసంధిని తెరిపించేందుకు ఖర్గ్‌ను ఒత్తిడి సాధనంగా ఉపయోగించాలని ట్రంప్ యంత్రాంగం భావిస్తోందన్న అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో "శత్రువు ఒక్క అడుగు ముందుకు వేసినా పశ్చిమాసియాలోని కీలక మౌలిక సదుపాయాలపై ఎడతెగని దాడులు చేస్తాం" అని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘలిబాఫ్ హెచ్చరించారు.
అమెరికా, ఇజ్రాయిల్ సైన్యాన్ని ఉద్దేశించి "నెతన్యాహూ, ట్రంప్ మోసానికి మీ పిల్లలను బలిచేయొద్దు" అంటూ ఇరాన్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది.

# మార్కాపురం వద్ద ఘోర బస్సు ప్రమాదం




- టిప్పర్‌ను ఢీకొని మంటల్లో దగ్ధం
- 13మంది ప్రయాణికుల మృతి
- పలువురికి తీవ్ర గాయాలు

మార్కాపురం, నేటిధాత్రి:
మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సుతో పాటు టిప్పర్‌లోనూ మంటలు చెలరేగాయి. ప్రమాదంలో బస్సులోని 13 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వారి మృతదేహాలను వెలికితీశారు. మరో 28 మందికి గాయాలయ్యాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంతో బస్సు, టిప్పర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. బస్సును హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించారు. గురువారం తెల్లవారు జామున ఆరుగంటల సమయంలో ఈ ఘోరం జరిగింది. ఘటనాస్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.
బస్సు తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కనిగిరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన జరిగిన సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో బస్సు వెనుక భాగంలో ఉన్నవారు బయటకు రాలేక మృతిచెందినట్లు తెలుస్తోంది. ముందు భాగంలో ఉన్నవారు ప్రాణాలతో బయటపడ్డారు. మృతుల్లో కనిగిరి, వింజమూరు, ఉదయగిరి ప్రాంతాలకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ఘటనాస్థలాన్ని మార్కాపురం జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. మృతుల వివరాలు.. సీహెచ్ మనోజ్‌కుమార్ (18), వింజమూరు, సీహెచ్ సుజాత (45), వింజమూరు, సీహెచ్ మేఘన (19), వింజమూరు, టి. నరేంద్ర (25), నల్లగొండ్ల, టి. చందన (21), నల్లగొండ్ల, టి. చందు (6), నల్లగొండ్ల , కె. ప్రకాశ్ (17), అయ్యవారిపల్లె, కె.అయ్యన్న (18), (ఎర్రబొట్లపల్లె) వి. గురవయ్య (60), చింతగుంట్ల, కె.అబ్రహం (42), చోడవరం, పి.మహేంద్రరెడ్డి (17), చోడవరం రామచంద్ర ప్రవీణ్ (21), చోడవరం, ఎ.సౌజన్య (22), పెదారికట్ల ఉన్నారు. ఈ ప్రమాదంపై సీఎం చంద్రబాబు,ప్రధాని మోడీ, మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తెలంగాణలోనినిర్మల్ నుంచి నెల్లూరుకు ఈ బస్సు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలన్నారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. బస్సు ప్రమాదంపై మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు.

# పంట పొలాల్లోనే ఏనుగుల తిష్ట

### ఆందోళనలో రైతులు



చిత్తూరు, నేటిధాత్రి:
చంద్రగిరి మండలం ఎగువ కూచివారిపల్లె పరిసరాల్లో ఏనుగుల మంద పంటపొలాల్లోనే పగలు కూడా తిష్టవేయడంతో రైతులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.
కొన్ని రోజులుగా గ్రామ పరిసరాల్లో తిరుగుతున్న ఏనుగులు మామిడి తోటలు, ఇతర పంటలను తొక్కి వేయడంతో పాటు చెట్ల కొమ్మలు విరిచి భారీ నష్టం కలిగిస్తున్నాయి. సాగునీటి పైపులు, మోటార్లను కూడా ధ్వంసం చేస్తున్నాయి. సాధారణంగా రాత్రి వేళల్లో సంచరించే ఏనుగులు, ఇప్పుడు పట్టపగలే పొలాల్లో కనిపిస్తుండటంతో రైతులు పొలాలకు వెళ్లడానికే భయపడుతున్నారు. అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి ఏనుగులను అడవిలోకి మళ్లించే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. పంట నష్టానికి తగిన పరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

# ఎర్రచందనం అక్రమ రవాణా కేసు

### వైసీపీ నేతకు జైలు శిక్ష విధించిన కోర్టు



చిత్తూరు, నేటిధాత్రి:
శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వైసీపీ నాయకుడికి తిరుపతి కోర్టు జైలు శిక్ష విధించింది.
ఎర్రావారిపాలెం మండలం యనమలవారిపల్లెకు చెందిన ఉటుకూరి చెంగల్‌రెడ్డి, తిమ్మసముద్రానికి చెందిన వెంకట్‌రెడ్డి 2015లో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డారు. వీరిపై భాకరాపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.
చెంగల్‌రెడ్డిపై నేరం రుజువుకావడంతో తిరుపతి ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహామూర్తి రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 20 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. జరిమానా చెల్లించకపోతే అదనంగా మూడు నెలల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.
ఈ కేసు విచారణ, పర్యవేక్షణ, కోర్టు లైజనింగ్‌లో కృషి చేసిన పోలీసు, న్యాయ విభాగ అధికారులను ఎస్పీ సుబ్బరాయుడు అభినందించారు.

# ప్రతిభకు మైదానం కావాలి!

## కాట్రపల్లిలో క్రీడాకారుల ఆవేదన

### అథ్లెటిక్స్, క్రికెట్, వాలీబాల్, కబడ్డీలో ప్రతిభ ఉన్నా సౌకర్యాల లేమితో ఇబ్బందులు



శాయంపేట, నేటిధాత్రి:
హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని కాట్రపల్లి గ్రామంలో క్రీడాపై ఆసక్తి ఉన్న యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ, వారికి అవసరమైన సరైన మైదానాలు, క్రీడా పరికరాలు లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.
గ్రామంలో అథ్లెటిక్స్, క్రికెట్, వాలీబాల్, కబడ్డీ వంటి పలు ఆటల్లో మంచి ప్రతిభ కలిగిన ఆటగాళ్లు ఉన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించే సామర్థ్యం ఉన్న యువత కూడా ఉన్నప్పటికీ, తగిన వసతులు లేక తమ ప్రతిభను పూర్తిగా ప్రదర్శించలేకపోతున్నారు.
ప్రస్తుతం పిల్లలు, యువకులు అందుబాటులో ఉన్న చిన్నచిన్న ఖాళీ ప్రదేశాల్లోనే సాధన కొనసాగిస్తున్నారు. అయితే అవి సురక్షితంగా లేకపోవడం, సరైన క్రీడా ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడం వల్ల శిక్షణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.
అలాగే క్రీడా పరికరాల కొరత కూడా పెద్ద సమస్యగా మారింది. క్రికెట్ బ్యాట్లు, బాల్స్, వాలీబాల్ నెట్స్, కబడ్డీ సాధన సామగ్రి, అథ్లెటిక్స్‌కు అవసరమైన కనీస వసతులు కూడా సరిపడా లేకపోవడంతో గ్రామ యువత నిరాశ చెందుతున్నారు.

## లక్ష్యాలు ఉన్నా... తోడ్పాటు లేదు

గ్రామంలోని అనేక మంది పిల్లలు, యువకులు క్రీడలను కెరీర్‌గా తీసుకోవాలని, భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో గుర్తింపు పొందాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, వారికి గ్రామస్థాయిలోనే సరైన ప్రోత్సాహం, మౌలిక వసతులు అందడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
"ప్రతిభ ఉంది... పట్టుదల ఉంది... కానీ మైదానం లేదు" అనే పరిస్థితి ప్రస్తుతం కాట్రపల్లి గ్రామ క్రీడాకారులదిగా మారింది.

## స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించాలి

గ్రామ యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, స్థానిక రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, దాతలు, క్రీడా సంఘాలు ముందుకు వచ్చి సహాయం చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.
గ్రామానికి సరైన క్రీడా మైదానం, రన్నింగ్ ట్రాక్‌కు తగిన స్థలం, కికెట్, వాలీబాల్, కబడ్డీ కోసం ప్రత్యేక వేదికలు, అవసరమైన క్రీడా పరికరాలు అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**కాట్రపల్లి గ్రామ క్రీడాకారుల డిమాండ్లు**

- గ్రామానికి సరైన క్రీడా మైదానం ఏర్పాటు చేయాలి
- అథ్లెటిక్స్ సాధనకు స్థలం కేటాయించాలి
- క్రికెట్, వాలీబాల్, కబడ్డీ కోసం ప్రత్యేక గ్రౌండ్లు ఏర్పాటు చేయాలి
- పిల్లలకు అవసరమైన క్రీడా పరికరాలు అందించాలి
- గ్రామ యువతకు శిక్షణా అవకాశాలు కల్పించాలి

## గ్రామ పిల్లల భవిష్యత్తు కోసం సహకారం అవసరం

క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాకుండా, ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, భవిష్యత్ అవకాశాలకు మార్గం చూపుతాయని గ్రామ పెద్దలు చెబుతున్నారు. సరైన ప్రోత్సాహం లభిస్తే కాట్రపల్లి నుంచి కూడా భవిష్యత్తులో మంచి క్రీడాకారులు వెలుగులోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.
గ్రామంలోని క్రీడా ప్రతిభను వెలికితీసి, యువత లక్ష్యాలను సాకారం చేయడానికి అందరూ కలిసికట్టుగా సహకరించాలని గ్రామ ప్రజలు మనస్ఫూర్తిగా కోరుతున్నారు.

# మార్కాపురం బస్సు ప్రమాదం దారుణం

### బాధ్యతలపై చర్యలు తప్పవన్న మంత్రి మండిపల్లి



మార్కాపురం, నేటిధాత్రి:
ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన బస్సు ప్రమాద ఘటన బాధాకరమని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం బస్సు ప్రమాద ఘటనా స్థలాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రమాదానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రమాదంలో 13 మంది మరణించారని... మృతుల కుటుంబాలను ఆదుకుంటామని అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని మంత్రి వెల్లడించారు. కర్నూలు ఘటన జరిగిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని.. ట్రావెల్స్ బస్సుల తనిఖీలు నిర్వహిస్తున్నామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.
ఈ ప్రమాదంలో పలువురు సజీవదహనం కావడం చాలా బాధాకరమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మృతుల కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల నిండు ప్రాణాలు కోల్పోవడం చాలా విషాదకరమన్నారు. గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందించాలని అధికారులకు ఆదేశించారు. ప్రమాదంపై పూర్తి వివరాలు సేకరించాలని వారికి సూచించారు. మృతుల సంఖ్య పెరగ వచ్చంటూ వస్తున్న వార్తలు తనను కలచివేస్తున్నాయని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మార్కాపురంలో జరిగిన బస్సు ప్రమాదంపై మంత్రి వాసంశెట్టి సుభాష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఘటనాస్థలిలో బాధితులకు అన్ని రకాల సహాయ చర్యలు అందించాలన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు సమాచారం అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనలు చేశారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999